07-11-2024

# మహా పత్రిక

ANN తెలుగు

గురువారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 296 పేజీలు-10 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/9316 WWW.EPAPER.MAHAADAILY.COM


## విబేధాలు వస్తే తల్లికి కొడుకు కాకుండా పోతాడా..

**జగన్‌కు అండగా వీడియో రిలీజ్ చేసిన విజయమ్మ**

కడప, మహా: ఏపీలో రాజకీయాలు వ్యక్తిగత విమర్శల నుంచి కుటుంబ వ్యవహారాలను బయటపెట్టి వారి వ్యక్తిగత హననం చేసే వరకు వచ్చాయని వైఎస్ విజయమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్, షర్మిల మధ్య ఉన్న ఆస్తి విభేదాలను అడ్డుపెట్టుకుని కొందరు తమ క్యారెక్టర్‌ను దిగజార్చాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎవరి కుటుంబంలోనైనా భిన్నాభిప్రాయాలు సహజమేనని అన్నారు. కానీ వాటిని అడ్డుపెట్టుకుని ఇలాంటి దుష్ప్రచారం చేయడం బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం తమను అడ్డుపెట్టుకుని ఇంత నీచానికి దిగజారుతారా అని మండిపడ్డారు. ఏదైనా విబేధాలు వస్తే తల్లికి కొడుకు కాకుండా పోతాడా? అన్నకు చెల్లి కాకుండా పోతుందా అని వైఎస్ విజయమ్మ ప్రశ్నించారు. ఎప్పుడో జరిగిన కారు ప్రమాదాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం సరికాదని హితవు పలికారు. రాజకీయాల్లో ఇంతటి దిగజారుడుతనాన్ని చూస్తుంటే అసహ్యం వేస్తుందని తెలిపారు. ఇకపై తమ పరువుకు సంబంధించిన విషయాలపై తప్పుడు ప్రచారం చేస్తే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. రాజకీయంగా పోరాడాలంటే జగన్‌తో డైరెక్ట్‌గా పోరాడాలని అన్నారు.



## బంగారు తెలంగాణ అంటూ.. బీఆర్ఎస్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసింది

- సామాజిక న్యాయం కోసమే సర్వే
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

02



## ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ

- ఢిల్లీలో గాలి కాలుష్యం డేంజర్ బెల్స్
- 400 మార్క్‌ను ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్

02




## యువతకు 10 లక్షల ఉద్యోగాలు

- పేదలకు రూ.15 లక్షల ఆరోగ్య బీమా
- ఝార్ఖండ్ ఓటర్లకు ఇండియా బ్లాక్ ఎన్నికల హామీ
- 7 గ్యారంటీలతో మేనిఫెస్టో

02





### ట్రంప్ విక్టరీతో ఆల్‌టైం హైలో
## బిట్‌కాయిన్

న్యూయార్క్: క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ మళ్లీ పుంజుకున్నది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ గెలుపు ఖాయం కావడంతో.. బిట్‌కాయిన్ ట్రేడింగ్‌లో దూసుకెళ్లింది. బైనాన్స్ క్రిప్టో ట్రేడింగ్ ప్లాట్‌ఫాంపై బీటీసీ ఎక్స్‌చేంజ్ రేటు కొత్త రికార్డు క్రియేట్‌చేసింది. ట్రేడింగ్‌లో సుమారు 9.26 శాతం పెరుగుదల చూపించింది. ఓ దశలో ఆ కరెన్సీ విలువ 75వేల డాలర్లుగా మిగతా 2లో



### మరో లైసెన్స్ తీసుకోవాల్సిన
## అవసరం లేదు

**సుప్రీం కోర్టు కీలక తీర్పు**

ముందడుగు జాతీయం: ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్నవారు రవాణా వాహనాన్ని కూడా నడపొచ్చని దానికి మరో లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వ్యాపారం చేసుకొనే వ్యక్తులు, ఆటోలు, క్యాబ్‌లు నడిపేవారు ఎల్ఎంవీ లైసెన్స్‌తో 7,500 కిలోల కంటే తక్కువ మిగతా 2లో








# నీ దూకుడు సాటెవ్వడు

**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం**

## ట్రంప్ 2.0

**హిస్టరీ రిపీట్.. ట్రంప్ ఈజ్ బ్యాక్**

- సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా దూకుడు
- దునుమాడాడు.. దుమ్మురేపాడు
- మునుపటి కంటే బంపర్ మెజారిటీ
- స్వింగ్ స్టేట్స్ లో స్వీప్
- బైడెన్, కమలాహారిస్ లపై తీవ్ర దూషణలు
- ఫలించిన ట్రంప్ వ్యూహాలు
- ట్రంప్ గెలుపుతో అమెరికా పారిశ్రామికరంగానికి ఊతం
- ట్రంప్‌ను బలంగా కోరుకున్న అమెరికా యువత
- భారత్‌కు ట్రంప్ గెలుపుతో దౌత్య ప్రయోజనం

ఆధునిక అమెరికా చరిత్రలోనే ఒక ప్రత్యేక ముద్ర ను ట్రంప్ వేశారు. రియాల్టీ టాక్‌షో స్టార్‌గా పేరున్న ట్రంప్ 2016 ఎన్నికల్లో అందరి అంచనాలకు భిన్నంగా గెలుపు సాధించి వార్తల్లో నిలిచారు. ఇపుడు మరోసారి హిస్టరీ రిపీట్ చేశారు. అధ్యక్షుడిగా తన పదవీకాలంలోనూ అంతే స్థాయిలో వివాదాలను మూటగట్టుకున్నారు. ఆయన దూకుడు వ్యవహారశైలిని అభిమానించే మద్దతుదారులకు కూడా కొదవేమీ లేదు. అందుకే మరోసారి ట్రంప్ బ్యాక్ అయ్యారు. ట్రంప్ తెంపరితనమే అమెరికా మార్కెట్ ను పైకి లేపగలదని అందరూ విశ్వసిస్తున్నారు. వివరాలు 3లో

> ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమం. అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని మనం దక్కించుకున్నాం. ఈ సందర్భంగా దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇకపై ప్రతిక్షణం మీ కోసం, మీ కుటుంబం కోసం పోరాటం చేస్తాను. రాబోయే రోజుల్లో సరిహద్దుల సమస్యను పరిష్కరించనున్నా.
>
> - డొనాల్డ్ ట్రంప్

## ఓ మై ఫ్రెండ్...

**ట్రంప్‌కి శుభాకాంక్షలు తెలిపిన మోడీ!**

అగ్రరాజ్యం అమెరికాకు 47 వ అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ నకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్ చేశారు.

**చారిత్రాత్మక ఎన్నికల్లో విజయాన్ని సొంతం చేసుకున్న నా ప్రియ మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నకు హృదయపూర్వక అభినందనలు..**

మీ మునుపటి పదవీకాలం విజయాలను మీరు నిర్మించేటప్పుడు, భారత్‌యూఎస్ సమగ్ర గ్లోబల్, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మా సహకారాన్ని పునరుద్ధరించడానికి నేను ఎదురు చూస్తున్నాను'' అంటూ మోడీ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

### బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 79,633 |
| 22 క్యారెట్ | 73,013 |
| సిల్వర్ (కేజీ) | 1,05,000 |

### స్టాక్ మార్కెట్

| | |
|---|---|
| సెన్సెక్స్ | ↗ 79,402 |
| నిఫ్టీ | ↗ 24,180 |

### ఈరోజు చికెన్ ధరలు

1 కేజీ రిటైల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 160 | 200 | 210 |

హోల్ సేల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 160 | 200 | 210 |

### ఈరోజు గుడ్డు ధరలు

ఎన్ఈసీసీ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 5.15 | 154.5 |

హోల్ సేల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 5.15 | 154.5 |

రిటైల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 5.46 | 163.77 |

# సమగ్ర కుటుంబ సర్వే షురూ

**మూడు రోజుల పాటు కుటుంబాల గుర్తింపు**

**85 వేల మందితో సర్వే.. ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ప్రభుత్వం**



**హైదరాబాద్, మహా:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం నుండి మూడు రోజులపాటు తొలుత కుటుంబాలను గుర్తించే పనిలో ఉన్నారు. ఇంటింటికి వెళ్లి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి స్టిక్కర్లు అతికిస్తున్నారు. ఈనెల 9న వివరాలు నమోదు చేస్తామని సమగ్ర కుటుంబ సర్వేలో ఏయే అంశాలు చెప్పాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. 85 వేల మంది సిబ్బందితో సమగ్ర ఇంటింటి సర్వే : 85 వేల మంది సిబ్బంది సమగ్ర ఇంటింటికి సర్వేలో పాల్గొంటున్నారు. తొలుత కుటుంబాల గుర్తింపు పూర్తైన తర్వాత ఈనెల 9 నుంచి 75 ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరిస్తారు. కుటుంబాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాలను నమోదు చేస్తారు. ప్రధాన ప్రశ్నలు 56, ఉపప్రశ్నలు 19 కలిపి మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేస్తారు. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు అందరి మొబైల్ నంబరు సేకరిస్తారు. కులంతో పాటు ఆ కులాన్ని ఇతర పేర్లతో పిలిస్తే వాటిని కూడా రాసుకుంటారు. మిగతా 2లో



### మేఘా కంపెనీకి
# రేవంత్ షాక్

**కేశవాపురం టెండర్లు రద్దు**

**గత ప్రభుత్వం ఇచ్చిన టెండర్‌పై సర్కార్ కీలక నిర్ణయం**

**రూ.2 వేల కోట్లు ఆదా**

**హైదరాబాద్, మహా:** గోదావరి ఫేజ్ 2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ టెండర్ల విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం ప్రాజెక్టును డిజైన్ చేసిన విషయం తెలిసిందే. మెఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం బుధవారం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవాపురం రిజర్వాయర్.. అందులో భాగంగా చేపట్టే వివరాలు 2లో

# మళ్ళీ ఆపరేషన్ ఆకర్ష్

## గులాబీ లీడర్లకు గాలం

**తాజాగా హైకోర్టు వ్యాఖ్యలతో ఊపిరిపీల్చుకున్న చేరిన ఎమ్మెల్యేలు**

**కొత్త వలసలకు ఇదే సమయం**

**హైదరాబాద్, మహా:** తెలంగాణలో ఆపరేషన్ ఆకర్ష్ మళ్లీ షురూ కాబోతున్నట్టు తెలుస్తోంది. ఇన్నాళ్లు నిలిచిపోయిన చేరికలను పరుగులు పెట్టించాలని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం. ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన టీపీసీసీ చీఫ్ పార్టీ పెద్దలతో ఇదే విషయమై చర్చించగా.. దీనికి హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. దాంతో త్వరంలోనే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఇతర నేతలను మళ్లీ ఆకర్షించేందుకు పెద్ద ఎత్తున ప్లాన్ చేస్తున్నట్టు పార్టీ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుత తరుణంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కనీసం 15 మంది ఎమ్మెల్యేలను లాగి.. బీఆర్ఎస్ఎల్పీని హస్తం పార్టీలో విలీనం చేసుకునేలా మిగతా 2లో



## పీఎం-విద్యాలక్ష్మి పథకానికి కేంద్రం ఆమోదం

**దేశవ్యాప్తంగా 860 విద్యాసంస్థలకు రుణం**



**మహా, జాతీయం:** కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు శుభవార్త చెప్పింది. పీఎంవిద్యాలక్ష్మి పథకానికి కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. మిగతా 2లో

# శ్వేతసౌధ విజేత

వివరాలు 4లో

## ట్రంప్ విక్టరీతో ఆల్‌టైం హైలో
# బిట్‌కాయిన్



మొదటిపేజీ తరువాయి

ట్రేడ్ అయ్యింది. ఆ తర్వాత 74.2 వేల డాలర్లకు స్థిరపడింది. బిట్‌కాయిన్‌తో పాటు ఇతర క్రిప్టోకరెన్సీలు ఉత్తమ ప్రదర్శన ఇచ్చాయి. ఎథీరియమ్ కాయిన్ కూడా మార్కెటింగ్‌లో మెరుగ్గా ట్రేడింగ్ అయ్యింది. వైట్‌హౌజ్ రేసులో ట్రంప్ దూసుకెళ్తున్నట్లు సంకేతాలు అందడంతో.. క్రిప్టో ట్రేడింగ్‌లో బిట్‌కాయిన్ సూపర్ షో ఇచ్చింది. ఎన్నికల ప్రచారం సమయంలో.. క్రిప్టో ఇన్వెస్టర్లకు ట్రంప్ హామీ ఇచ్చారు. న్యూయార్క్ సిటీ బార్‌లో తమ పార్టీ మద్దతుదారులకు చీజ్‌బర్గర్లు, బీర్లు కొనేందుకు బిట్‌కాయిన్‌ను ట్రంప్ వాడారు.

## మరో లైసెన్స్ తీసుకోవాల్సిన
# అవసరం లేదు



మొదటిపేజీ తరువాయి

బరువున్న కమర్షియల్ వాహనాలను నడపొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం వెల్లడించింది. 2017 ముకుంద్ దేవాంగన్ వర్సెస్ ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసులో త్రిసభ్య ధర్మాసనం 7500 కిలోల గరిష్ఠ బరువుకు మించని రవాణా వాహనాన్ని తేలికపాటి వాహనం(ఎల్ఎంవీ) పరిధి నుంచి మినహాయించవద్దని తీర్పునిచ్చింది. అయితే దానికి అనుమతిస్తే ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్న వ్యక్తి బస్సు, ట్రక్కు లేదా రోడ్ రోలర్‌ను కూడా నడపడానికి వీలు కల్పిస్తుందని, దీనివల్ల పౌరుల జీవితాలు ప్రమాదంలో పడతాయని పేర్కొంది. నష్టపరిహారం చెల్లించడానికి బీమా కంపెనీలపై భారం పెరిగే అవకాశం ఉందని భావించిన ఇన్సూరెన్స్ కంపెనీలు త్రిసభ్య ధర్మాసనం తీర్పును సవాలు చేస్తూ సుప్రీంలో 75 పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై తాజాగా దర్యాప్తు చేసిన జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునే పూర్తిగా సమర్థిస్తూ ఇన్సూరెన్స్ కంపెనీలు వేసిన పిటిషన్లను కొట్టేసింది.

# పీఎం-విద్యాలక్ష్మి పథకానికి కేంద్రం ఆమోదం



మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎంవిద్యాలక్ష్మి పథకం ద్వారా దేశవ్యాప్తంగా 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకు రుణం లభించనుంది. రుణంలో 75 శాతం వరకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనుంది. క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడిస్తూ.. ఎఫ్‌సీఐలో మూలధన అవసరాలకు రూ.10,700 కోట్లను కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.

పీఎం విద్యాలక్ష్మి పథకం ద్వారా ఏటా 22లక్షల మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. ఇది సరళమైన, పారదర్శకమైన స్టూడెంట్ ఫ్రెండ్లీ ప్రక్రియ అని మంత్రి తెలిపారు. రూ.8లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఈ పథకం వర్తింపజేయనున్నారు. రూ.10లక్షల వరకు రుణాలపై రూ.3శాతం వడ్డీరాయతీ కల్పించనున్నారు. ఏదైనా ప్రభుత్వ స్కాలర్‌షిప్ లబ్దిదారులు ఈ పథకానికి అనర్హులు. విద్యార్థులు పీఎం విద్యాలక్ష్మి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

# యువతకు 10 లక్షల ఉద్యోగాలు

## పేదలకు రూ.15 లక్షల ఆరోగ్య బీమా

### ఝార్ఖండ్ ఓటర్లకు ఇండియా బ్లాక్ ఎన్నికల హామీ
### 7 గ్యారంటీలతో మేనిఫెస్టో



**రాంచీ:** ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఇండియా బ్లాక్ తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే యువతకు 10 లక్షల ఉద్యోగాలు, పేదలకు రూ.15 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పిస్తామని హామీ ఇచ్చింది.

**రిజర్వేషన్లు పెంచుతాం**

ఇండియా బ్లాక్ '7 గ్యారెంటీస్' పేరుతో ఝార్ఖండ్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. ప్రజలకు సామాజిక న్యాయం చేసేందుకుగాను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు పెంచుతామని పేర్కొంది. ప్రధానంగా ఎస్టీలకు 28 శాతం, ఎస్సీలకు 12 శాతం, ఓబీసీలకు 27 శాతం వరకు రిజర్వేషన్లు పెంచుతామని పేర్కొంది. ప్రస్తుతం ఝార్ఖండ్లో ఎస్టీలకు 26 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఓబీసీలకు 14 శాతం వరకు రిజర్వేషన్లు ఉన్నాయి.

**రేషన్ పెంపు**

ఇండియా బ్లాక్ కనుక అధికారంలోకి వస్తే, పేదలకు ఇస్తున్న రేషన్ను 5కేజీల నుంచి 7కేజీలకు పెంచుతామని ఇండియా బ్లాక్ తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అలాగే కేవలం రూ.450కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఆర్జేడీ పార్టీ నేత జేపీ యాదవ్ ఉమ్మడిగా ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా మోదీ నేతృత్వంలోని బీజేపీ ఇచ్చిన ఎన్నికల హామీలు ఎప్పటికీ నెరవేరవని మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు.

**బీజేపీ మేనిఫెస్టో**

ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఇది వరకే బీజేపీ తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. 'గోగో దీదీ పథకం' కింద మహిళలకు ప్రతి నెలా రూ.2,100 ఆర్థిక భరోసా ఇస్తామని తెలిపింది. దీపావళి, రక్షాబంధన్ కానుకగా ఏడాదికి ఉచితంగా రెండు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ప్రకటించింది. ఝార్ఖండ్ యువతకు 2.87 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలతో సహా 5 లక్షల ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు రాంచీలో బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి అమిత్ షా సంకల్ప పత్ర పేరిట పార్టీ మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. 81 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఝార్ఖండ్లో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 13, 20 తేదీల్లో పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న ఓట్స్ కౌంటింగ్ జరగనుంది.

# జగన్‌కు ఏపీ హైకోర్టు షాక్

## ఎమ్మెల్సీ రఘురాజుపై వేటు ఎత్తివేత

### ఉప ఎన్నిక నోటిఫికేషన్‌ను ఎత్తివేసే అవకాశం






**మహా, ఆంధ్రప్రదేశ్ :** విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. పార్టీ ఫిరాయించిన శాసన మండలి సభ్యుడు ఇందుకూరి రఘురాజుపై పడిన అనర్హత వేటును ఏపీ హైకోర్టు కొట్టి వేసింది. అది చట్ట విరుద్ధమైనదంటూ తేల్చింది. వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుపై గతంలో శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. రఘురాజు భార్య తెలుగుదేశం పార్టీలో చేరడం, ఆయన ఆ పార్టీకి అనుబంధంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఫిరాయింపుల నిరోధక చట్టం కింద మండలి ఛైర్మన్ ఈ చర్య తీసుకున్నారు. దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు రఘురాజు. ఎలాంటి వివరణ కోరకుండా, షోకాజ్ నోటీస్ జారీ చేయకుండా శాసన మండలి ఛైర్మన్ ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకున్నారని పిటీషన్‌లో పొందు పరిచారు. తాను ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఉల్లంఘించలేదని రఘురాజు తన పిటిషన్ లో కోర్టుకు తెలిపారు. ఒక పార్టీ నుంచి చట్ట సభకు ఎన్నికైన సభ్యుడు మరో పార్టీలో చేరితేనే ఫిరాయింపుల నిరోధక చట్టం వర్తిస్తుంది. ఆయన కుటుంబ సభ్యులు ఎవరైనా పార్టీ ఫిరాయించితే ఇది వర్తింపు కాదు. ఈ నిబంధన కింద రఘురాజుపై వేసిన వేటును ఏపీ హైకోర్టు కొట్టి వేసింది. ఫలితంగా మండలి సభ్యుడిగా పూర్తి కాలం పాటు అంటే 2027 నవంబర్ వరకూ కొనసాగడానికి వీలు కల్పించినట్టయింది.

ఈ నేపథ్యంలో విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కోసం ఈసీ ఇది వరకే విడుదల నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికను వైఎస్ఆర్సీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే శంభంగి చిన అప్పల్నాయుడిని ఎంపిక చేసింది. ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన కొన్ని గంటల్లోనే ఏపీ హైకోర్టు తీర్పు వెలువడటం చర్చనీయాంశమైంది. ఇందుకూరి రఘురాజు పూర్తి కాలం పాటు కొనసాగానికి ఏపీ హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఇక విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉండకపోవచ్చనే అంచనాలు ఉన్నాయి. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా ఈ ఉప ఎన్నిక నోటిఫికేషన్‌ను ఈసీ రద్దు చేసే అవకాశాలు లేకపోలేదు.




## మెడికవర్ ఆస్పత్రిలో
# దారుణం

**మహా, హైదరాబాద్:** హైటెక్ సిటీ మెడికవర్ హాస్పిటల్ లో దారుణం జరిగింది. అనారోగ్యంతో ఆస్పత్రికి వచ్చిన జూనియర్ డాక్టర్ నాగప్రియ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఇప్పటి వరకు మూడులక్షలకుపైగా కుటుంబసభ్యులు ఆస్పత్రికి డబ్బులు కట్టారు. మిగతా 4 లక్షల రూపాయలు కడితేనే డెడ్ బాడీ ఇస్తామని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. దీంతో నాగప్రియ కుటుంబసభ్యులు ఎమ్మెల్యే గాంధీతో చెప్పించారు. అయినా ఆస్పత్రి యాజమాన్యం వినలేదు. అర్ధరాత్రి మరో రూ. మూడు లక్షలు కట్టాలని, లేదంటే వైద్యం ఆపేస్తామంటూ ఆస్పత్రి వర్గాలు నాగప్రియ కుటుంబీకులకు ఫోన్ చేశారు. ఉదయాన్నే లక్ష రూపాయలు కట్టిన తరువాత పేషంట్ మృతి చెందింది. మిగతా డబ్బు అంటూ మెడికవర్ హాస్పిటల్ వర్గాలు బేరం పెట్టాయి. వైద్యం ఆపేయడం వల్లే నాగప్రియ చనిపోయిందని కుటుంబసభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో మెడికవర్ ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది.

## సీసీఎల్‌ఏలో అసిస్టెంట్ సెక్రటరీగా లచ్చిరెడ్డి

**హైదరాబాద్, మహా :** డిప్యూటీ కలెక్టర్ వి.లచ్చిరెడ్డిని సీసీఎల్ఏ కార్యాలయంలో అసిస్టెంట్ సెక్రటరీ గా నియమిస్తూ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జీఓ నంబర్ 408 ని విడుదల చేశారు. ఆయన్ను సీఎంఆర్వో ప్రాజెక్ట్ డైరెక్టర్ పోస్ట్ నుంచి ఆకస్మికంగా బదిలీ చేయడం సంచలనం సృష్టించింది. ఇప్పుడు అదే కార్యాలయానికి అసిస్టెంట్ సెక్రటరీ గా నియమించడం ఆసక్తిగా మారింది.

# బంగారు తెలంగాణ అంటూ..
# బీఆర్ఎస్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసింది

## సామాజిక న్యాయం కోసమే సర్వే.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మహా :** స్వార్థంగా ఆలోచించే నైజం వారిది, అందుకే సమగ్ర కుటుంబ సర్వేను గూర్చి తప్పుగా ప్రచారం చేస్తున్నారు. అసలు భారత రాజ్యాంగం అంటే తెలుసా? కేవలం వారికి మాత్రమే రాష్ట్ర వనరులు అందాలన్నది వారి ఆలోచన. అందుకే హరీష్ రావు లాంటి వారు ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికైనా వారిలో మార్పు రావాలంటూ తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రాంభమైన నేపథ్యంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, తమ నేత రాహుల్ గాంధీ సూచనలతో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో సర్వేను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టింది. ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని, సర్వే ద్వారా వచ్చిన డేటాతో భవిష్యత్ లో అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తామని ఇప్పటికే సీఎం



రేవంత్ రెడ్డి సైతం ప్రకటించారు. అలాగే రాహుల్ గాంధీ సైతం హైదరాబాద్ కు వచ్చి, సర్వే జరిగే తీరు గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.

**కులగణనపై రాహుల్ ముందే చెప్పారు**

కుల గణన పై ఎన్నికలకు ముందే, దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చెప్పారని భట్టి అన్నారు. కుల గణన తో వనరులు, ఆస్తులు సమానంగా అందాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశమని, కావాలని కొద్ది మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలా విమర్శలు చేస్తున్న వారు, కేవలం వారికి మాత్రమే రాష్ట్ర వనరులు దక్కాలన్న ఆశతో, ప్రజా సంక్షేమాన్ని కూడా మరచి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సమగ్ర కుటుంబ సర్వే సమాచారం అనేది ఒక ఎక్స్ రే లాంటిదని, ఒక రోగి యొక్క శరీర స్థితి తెలుసుకొనేందుకు ఎక్స్ రే ఏవిధంగా దోహద పడుతుందో, అలాగే తాము చేస్తున్న సర్వే కూడా రాష్ట్ర ప్రజల అన్ని స్థితగతులు తెలుపుతుందన్నారు. అప్పుడే ఎవరికి తాము ప్రభుత్వం తరపున అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నది తేలుతుందన్నారు. రాజ్యాంగం పొందుపరిచిన సామాజిక న్యాయం జరిగేందుకు సమగ్ర సర్వే అవసరమని భట్టి అన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే షురూ

మొదటిపేజీ తరువాయి





అధికారులు ఏయే వివరాలను సేకరిస్తారంటే? : కుటుంబ సభ్యుల వారీగా విద్య, చదివిన మాధ్యమం, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం తెలుసుకుంటారు. కుటుంబానికి ఉన్న భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తుల వివరాలు సేకరిస్తారు. ఇప్పటి వరకు విద్య, ఉద్యోగాల్లో పొందిన రిజర్వేషన్ ప్రయోజనాలు గత ఐదేళ్లుగా పొందిన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది, తీసుకున్న రుణాలు, వాటిని దేని కోసం ఉపయోగించారన్న అంశాలు సైతం అడుగుతారు. విదేశాలు లేదా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారా అనే అంశాలపై కూడా అధ్యయనం జరగనుంది. సొంత ఇళ్లా? అద్దెకు ఉంటున్నారా? ఇంట్లో ఫ్రిజ్, కారు, ద్విచక్రవాహనం, కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ వంటివి ఉన్నాయా అనే వివరాలు అడిగి ఫారంలో నింపుతారు. దీనికి సంబంధించి ఆధార్, రేషన్‌కార్డు, భూసంబంధ వివరాలను ప్రజలు దగ్గర ఉంచుకోవాలని వారు సూచిస్తున్నారు.

సేకరించిన డేటాతో ప్రయోజనాలెన్నో : ప్రజల నుంచి సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచాలని ఎన్యుమరేటర్లకు ప్రభుత్వం స్పష్టం చేసింది. వివరాలన్నీ ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ప్రణాళిక శాఖకు పంపిస్తారు. ఈ నెలాఖరు వరకు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు, రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేసేలా ఈ డేటాను వినియోగించుకోనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అదేవిధంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఎంత ఉండాలో ఈ డేటా ఆధారంగానే ఖరారు చేయనున్నారు.

## మేఘా కంపెనీకి
# రేవంత్ షాక్

మొదటిపేజీ తరువాయి




పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**కొత్త ప్రతిపాదనలు**

అదే ఖర్చుతో గోదావరి ఫేజ్ 2 స్కీమ్‌ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**ఆరేళ్లు అయినా...**

పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్‌కు అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవాపురం చెరువును నింపుతారు. కేశవాపురం చెరువును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్‌గా నిర్మించనున్నారు. అక్కడి నుంచి ఘన్‌పూర్ మీదుగా హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగునీటి అవసరాలకు సరఫరా చేసేలా ప్లాన్‌ను సిద్ధం చేశారు. అయితే ఆరేండ్లైపనులు ప్రారంభంకానీ పరిస్థితి. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదని రేవంత్ సర్కార్ చెబుతోంది. గత ప్రభుత్వం హయాంలో ఈ టెండర్లను మేఘా కంపెనీ దక్కించుకుంది. అయితే టెండర్లను దక్కించుకున్నప్పటికీ పనులు చేపట్టకుండా మేఘా కంపెనీ వదిలేసింది.

# మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్



మొదటిపేజీ తరువాయి

టీపీసీసీ ప్లాన్ చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది..

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 39 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. వారిలో 10 మంది ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. వీరితో పాటు మరికొందరు ఎమ్మెల్సీలు కూడా జాయిన్ అయ్యారు. అయితే ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశంపై బీఆర్ఎస్ పార్టీ కోర్టుకు వెళ్లడంతో చేరికలు ఒక్కసారిగా నిలిచిపోయాయి. ప్రస్తుతం ఎమ్మెల్యేల జంపింగ్ అంశం స్పీకర్ పరిధిలో ఉండటంతో పార్టీ మారాలని భావించిన నేతలు కూడా ఎటు తేల్చుకోలేని పరిస్థితి తలెత్తింది. ఈ విషయంలో ఓ క్లారిటీ వస్తేగానీ పార్టీ మార్పుపై ఆలోచిద్దాం అనే ధోరణిలో మరికొందరు లీడర్లు ఉన్నారు. ఒకవేళ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ వేటు వేస్తే తమపై కూడా చర్యలుంటాయనే కొందరు నేతలు ఆలోచిస్తున్నారట.. అందుకే వారంతా ఆచీతూచీ అడుగులు వేస్తున్నారని పార్టీలో ప్రచారం జరుగుతోంది.

ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్లాన్ మాత్రం మరోలా ఉందట.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకోకముందే బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తోందట. అలా చేయడం ద్వారా ఇప్పటికే పార్టీ మారిన ఎమ్మెల్యేలను కూడా కాపాడుకొవచ్చనే ఆలోచన చేస్తోందట. అందుకే అధికార పార్టీ మరోసారి ఆపరేషన్ ఆకర్ష్‌పై దృష్టిసారించినట్టు ప్రచారం జరుగుతోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ నేతల చేరికలను కొందరు నేతలు వ్యతిరేకిస్తున్నారు. జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.. ఎమ్మెల్యే సంజయ్ చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆయన్ను పార్టీలో చేర్చుకోవడం ద్వారా తమ భవిష్యత్తు ఏంటని ప్రశ్నిస్తున్నారు. అయితే విషయంలో కాంగ్రెస్ హైకమాండ్ ఓ స్ట్రాటజీ ఫాలో అవ్వాలని డిసైడ్ అయ్యిందట. భవిష్యత్తులో పార్టీలోకి ఎవరైనా నేతలను చేర్చుకునే సమయంలో ఆ నియోజకవర్గం నేతల అభిప్రాయాలు సైతం తీసుకోవాలని సూచించినట్టు సమాచారం.. ఇందుకు టీపీసీసీ చీఫ్ ఓకే చెప్పినట్టు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి.

ప్రస్తుతం చేరికల అంశంపై టీపీసీసీ తీవ్ర కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు గాలం వేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారట. పలు నియోజకవర్గాల్లో తమకున్న పరిచయాల ద్వారా నేతలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారట.. ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం 15 మంది ఎమ్మెల్యేలను లాగి కారు పార్టీకి దిమ్మతిరిగే షాక్ ఇచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి సొంతజిల్లాలో ఇన్నాళ్లుగా నిలిచిపోయిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడికి తొలుత పార్టీ కండువా కప్పే ఆలోచనలు టీపీసీసీ ఉన్నట్టు తెలుస్తోంది. పాలమూరు జిల్లాలో ఈ ఇద్దరు నేతలను చేర్చుకోవడం ద్వారా ఆపరేషన్ ఆకర్ష్‌ను తిరిగి మొదలు పెట్టామనే సంకేతాల్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి ఇవ్వాలని అనుకుంటోందట.

మరోవైపు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ మాజీ మంత్రి సైతం టీపీసీసీకి టచ్‌లోకి వెళ్లినట్టు చెబుతున్నారు. గతంలో తెలుగుదేశంలో ఎమ్మెల్యేగా పనిచేసిన ఆ మాజీ మంత్రి.. తనకున్న పరిచయాలతో అధికార పార్టీలో చేరాలని భావిస్తున్నారట. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరికలపై ఆయన ఓ షరతు పెట్టినట్టు తెలుస్తోంది. తనకు ఓ నామినేటెడ్ పోస్టు ఇస్తే.. అధికార పార్టీలో చేరేందుకు సిద్ధమని ఓపెన్ ఆఫర్ ప్రకటించారట. ఇదే విషయమై టీపీసీసీ చీఫ్ పార్టీ పెద్దలతో చర్చించినట్టు సమాచారం. త్వరలోనే ఈ మాజీ మంత్రి అధికార పార్టీలో చేరడం ఖాయంగా తెలుస్తోంది. మొత్తంగా కారు పార్టీకి కోలుకోలేని దెబ్బ తీయాలని అధికార పార్టీ యోచిస్తోందట.. అయితే అధికార పార్టీలోకి జంపింగ్‌లను ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎలా అడ్డుకుంటుంది అనేది మాత్రం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# నీ దూకుడు.. సాటెవ్వడు

**మహా, న్యూయార్క్:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన ఈ ఉత్కంఠ పోరులో మేజిక్ ఫిగర్‌ను దాటేసి గెలుపు లాంఛనం చేశారు. అధికారం దక్కాలంటే గెలవాల్సిన స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ జయభేరి మోగించారు. దీంతో రెండోసారి అధ్యక్ష పీఠంపై డొనాల్డ్ ట్రంప్ కూర్చునేందుకు సమయం ఆసన్నమైంది.

గత కొన్ని నెలలుగా ప్రపంచం మొత్తం ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో రిపబ్లికన్ పార్టీ తిరుగులేని విజయాన్ని దక్కించుకుంది. ఇప్పటికే డొనాల్డ్ ట్రంప్ 270 మేజిక్ ఫిగర్‌ను దాటేసి దూసుకెళ్తున్నారు. తాజాగా విస్కాన్సిన్‌లో విజయంతో ఇప్పటివరకు డొనాల్డ్ ట్రంప్ 277 ఎలక్టోరల్ ఓట్లు సాధించగా.. కమలా హారిస్ 224 సీట్లు సాధించారు. ఇక కీలకమైన 7 స్వింగ్ స్టేట్స్‌లో నాలుగింటిని ట్రంప్ కైవసం చేసుకోగా.. మరో మూడింటిలో ఆధిక్యంలో దూసుకెళ్తున్నారు. ఇప్పటికే 277 ఎలక్టోరల్ ఓట్లు దక్కించుకున్న ట్రంప్‌కు.. మరో 30 ఓట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు. రిపబ్లికన్ పార్టీ 315 ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకుంటుందని ఇప్పటికే డొనాల్డ్ ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు.

అమెరికా అధ్యక్ష పీఠం దక్కించుకునేందుకు కీలక స్వింగ్ స్టేట్స్‌లో జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ రాష్ట్రాలు ఇప్పటికే ట్రంప్ ఖాతాలో పడ్డాయి. ఇక మిగిలిన మరో మూడు స్వింగ్ స్టేట్స్ మిషిగన్, ఆరిజోనా, నెవడా రాష్ట్రాల్లో ట్రంప్ ముందజలో దూసుకెళ్తున్నారు. ప్రస్తుతం డొనాల్డ్ ట్రంప్.. జార్జియా, పెన్సిల్వేనియా, నార్త్ కరోలినా, కాన్సస్, అయోవా, మోంటానా, యుటా, నార్త్ డకోటా, వయోమింగ్, సౌత్ డకోటా, నెబ్రాస్కా, ఓక్లహోమా, టెక్సాస్, ఆర్కాన్సాస్, లూసియానా, ఇండియానా, కెంటకీ, టెన్నెసీ, మిస్సోరి, మిసిసిపి, ఒహాయో, వెస్ట్ వర్జీనియా, అలబామా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా, ఐడహో, విస్కాన్సిన్ రాష్ట్రాలను దక్కించుకున్నారు.

మరోవైపు.. అమెరికా ఎన్నికల ఫలితాల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్.. 224 ఎలక్టోరల్ సీట్లను మాత్రమే దక్కించుకుని వెనుకబడ్డారు. కాలిఫోర్నియా, ఓరెగన్, వాషింగ్టన్, న్యూమెక్సికో, వర్జీనియా, ఇల్లినోయి, న్యూజెర్సీ, మేరీల్యాండ్, వెర్మాంట్, న్యూయార్క్, కనెక్టికట్, డెలవేర్, మసాచుసెట్స్, రోడ్ ఐల్యాండ్, కొలరాడో, హవాయి, న్యూహ్యాంప్‌షైర్, మిన్నెసోటా, డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా రాష్ట్రాలు కమలా హారిస్ ఖాతాలో పడ్డాయి.

**డొనాల్డ్ ట్రంప్ గెలిచిన రాష్ట్రాల్లో వచ్చిన ఎలక్టోరల్ ఓట్లు**

టెక్సాస్ 40, ఫ్లోరిడా 30, పెన్సిల్వేనియా 19, ఒహాయో 17, నార్త్ కరోలినా 16, జార్జియా 16, టెన్నెసీ 11, ఇండియానా 11, విస్కాన్సిన్ 10, మిస్సోరి 10, అలబామా 9, సౌత్ కరోలినా 9, కెంటకీ 8, లూసియానా 8, ఓక్లహోమా 7, ఆర్కాన్సాస్ 6, అయోవా 6, కాన్సస్ 6, మిసిసిపి 6, యుటా 6, వెస్ట్ వర్జీనియా 4, మోంటానా 4, ఐడహో 4, నెబ్రాస్కా 4, వయోమింగ్ 3, నార్త్ డకోటా 3, సౌత్ డకోటా 3, మైన్ 1

**కమలా హారిస్ గెలిచిన రాష్ట్రాల్లో వచ్చిన ఎలక్టోరల్ ఓట్లు**

కాలిఫోర్నియా 54, న్యూయార్క్ 28, ఇల్లినోయి 19, న్యూజెర్సీ 14, వర్జీనియా 13, వాషింగ్టన్ 12, మసాచుసెట్స్ 11, మేరీల్యాండ్ 10, కొలరాడో 10, మిన్నెసోటా 10, ఓరెగాన్ 8, కనెక్టికట్ 7, న్యూమెక్సికో 5, హవాయి 4, న్యూహ్యాంప్‌షైర్ 4, రోడ్ ఐల్యాండ్ 4, డీసీ 3, డెలవేర్ 3, వెర్మాంట్ 3, మైన్ 1, నెబ్రాస్కా 1. ఇంకా నెవడా 6, మిషిగన్ 15, మైన్ 2, ఆరిజోనా 11, అలస్కా రాష్ట్రాల్లో 3 ఎలక్టోరల్ ఓట్లు ఉండగా.. వాటి ఫలితాలు వెల్లడించాల్సి ఉంది.

## అమెరికన్లకు థాంక్స్ తెలిపిన ట్రంప్

విజయం తర్వాత డొనాల్డ్ ట్రంప్ ప్రసంగించారు. అమెరికన్లకు స్వర్ణ యుగం రాబోతోందని ప్రకటించారు. ఘన విజయం అందించిన అమెరికన్లకు ధన్యవాదాలు చెప్పారు. ఇది అమెరికన్లు సాధించిన గొప్ప విజయంగా అభివర్ణించారు. ఆర్థికంగా అమెరికా తిరిగి కోలుకునేందుకు ఈ విజయం దోహదం చేస్తోందన్నారు. అధ్యక్షుడిగా ఎన్నిక అయ్యేందుకు కావాల్సిన 270 ఎలక్టోరల్ సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను ట్రంప్ దాటేశాడు. దీంతో ఆయన గెలుపు లాంఛనమైంది. తమకు 315 ఎలక్టోరల్స్ వచ్చే అవకాశం ఉందని ట్రంప్ పేర్కొన్నాడు.

## ట్రంప్ విజయంతో స్టాక్ మార్కెట్లకు ఫుల్ జోష్

### సెన్సెక్స్ 900 పాయింట్స్ అప్

**మహా బిజినెస్:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం ఖరారైన నేపథ్యంలో యూఎస్ మార్కెట్లతో పాటు, మన దేశీయ స్టాక్ మార్కెట్లకు కూడా మంచి ఊపువచ్చింది. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ భారీగా లాభపడ్డాయి. ఎందుకంటే ఐటీ కంపెనీలకు ఎక్కువగా అమెరికా కరెన్సీలోనే ఆదాయం వస్తుంటుంది. బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. చివరకు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్ 901 పాయింట్లు లాభపడి 80,378 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ 270 పాయింట్లు వృద్ధిచెంది 24,484 వద్ద ముగిసింది.

**లాభపడిన షేర్లు :** టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, ఎల్ అండ్ టీ, మారుతి సుజుకి, రిలయన్స్, సన్ఫార్మా, భారతీ ఎయిర్టెల్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్, ఎస్బీఐ, పవర్‌గ్రిడ్, నెస్లే ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్టీపీసీ, ఏసియన్ పెయింట్స్

**నష్టపోయిన షేర్లు :** టైటాన్, ఇండస్ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, హిందూస్థాన్ యూనిలివర్

**భారీగా నష్టపోయిన టైటాన్:** ప్రముఖ జ్యువెలరీ రిటైలర్, వాచ్ తయారీ సంస్థ అయిన టైటాన్ షేర్లు ఇవాళ 4 శాతం వరకు నష్టపోయాయి. 2024 సెప్టెంబర్తో ముగిసిన రెండో త్రైమాసికంలో టైటాన్ కంపెనీ నికర లాభం 23 శాతం మేర క్షీణించి రూ.704 కోట్లకు చేరుకుందని తన రిపోర్ట్లో పేర్కొనడమే ఇందుకు కారణం.

**అంతర్జాతీయ మార్కెట్లు**

మంగళవారం యూఎస్ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. ప్రస్తుతం యూరోపియన్ మార్కెట్లు కూడా లాభాల్లోనే ట్రేడవుతున్నాయి. ఇది కూడా మన దేశీయ స్టాక్ మార్కెట్లకు సానుకూలంగా మారింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన నేపథ్యంలో, చైనాపై సుంకాల మోత మోగవచ్చని మదుపరులు భావిస్తున్నారు. అందువల్ల చైనా, హాంకాంగ్ మార్కెట్లు నష్టపోయాయి.

**విదేశీ పెట్టుబడులు**

స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం, మంగళవారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIIs) రూ.2,569.41 కోట్ల విలువైన ఈక్విటీలను అమ్మేశారు. మరోవైపు దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (DIIs) రూ.3,030.96 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.

**స్విగ్గీ ఐపీఓ**

స్విగ్గీ ఐపీఓకు మదుపరుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. మొదటి రోజే 11 శాతం వరకు సబ్స్క్రిప్షన్ నమోదు అయ్యింది. ముఖ్యంగా రిటైల్ ఇన్వెస్టర్లు 50 శాతం వరకు బిడ్లను వేశారు. అంటే రిటైల్ ఇన్వెస్టర్ల కోసం రిజర్వ్ చేసిన 2,89,74,491 షేర్లకు గాను 1,45,05,740 షేర్లకు బిడ్ వేశారు.

## కంగ్రాట్స్ చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. దీంతో ఆయనకు అన్ని వర్గాల వారు శుభాకాంక్షలు చెబుతున్నారు. భారత ప్రధాన నరేంద్ర మోడీ డొనాల్డ్ ట్రంప్ కు శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన డొనాల్డ్ ట్రంప్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు అని మోదీ ట్వీట్ చేశారు. ట్రంప్ తో కలిసి ఉన్న ఫొటోలను షేర్ చేశారు. "హృదయపూర్వక అభినందనలు మిత్రమా డొనాల్డ్ ట్రంప్. మీ చారిత్రాత్మక ఎన్నికల విజయం గొప్పది. మీరు మీ మునుపటి పదవీకాల విజయాల ఆధారంగా, భారతదేశంయుఎస్ సమగ్ర ప్రపంచ, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మా సహకారాన్ని పునరుద్ధరించడానికి నేను ఎదురుచూస్తున్నాను. మన ప్రజల అభివృద్ధి కోసం, ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును ప్రోత్సహించడానికి పని చేద్దాం" అని ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా ట్రంప్ కు శుభాకాంక్షలు తెలిపారు. "మీరు వైట్ హౌస్ లోకి తిరిగిరావడం ఒక కొత్త అధ్యయనానికి నాంది" అని పేర్కొన్నారు ట్రంప్ హయాంలో అమెరికా ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు మరింత బలపడతాయని నెతన్యాహు ఆకాంక్షించారు.



## స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ వన్ మాన్ షో

### ఇది అసాధారణ రాజకీయ ఘనతే !

**న్యూయార్క్:** అమెరికా దేశాధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ నేత డోనాల్డ్ ట్రంప్ భారీ ఆధిక్యంతో మరోసారి అధ్యక్ష పీఠం అధిరోహించనున్నారు. దేశాధ్యక్ష బాధ్యతలను ఆయన రెండవ సారి చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. 270 మెజారిటీ మార్క్‌ను ట్రంప్ పార్టీ దాటే ఛాన్సు పుష్కలంగా ఉన్నది. ఒకవేళ ట్రంప్ కనుక ప్రస్తుతం ఎన్నికల్లో విజయం సాధిస్తే, ఇది ఆయనకు అసాధారణ రాజకీయ ఘనతే అవుతుంది. ఎన్నికల ప్రచార వేళ ట్రంప్, జేడీ వాన్స్ ఇచ్చిన ప్రసంగాలే కీలకం కానున్నాయి.

**ట్రంప్ పై నాలుగు కేసులు**

78 ఏళ్ల ట్రంప్‌పై నాలుగు క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఒక దాంట్లో ఆయన దోషిగా తేలారు. మరో మూడు వారాల్లో ఆయనకు ఆ కేసులో శిక్ష పడాల్సి ఉన్నది. ఇంకా ఆయనపై అనేక సివిల్ కేసులు ఉన్నాయి. గడిచిన 8 ఏళ్లలో అనేక కుంభకోణాల్లో పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కానీ వైట్‌హౌజ్ రేసులో ట్రంప్ ప్రదర్శిస్తున్న షో.. అందర్నీ స్టన్ చేస్తోంది. రెండోవసారి అమెరికా దేశాధ్యక్ష పీఠాన్ని ట్రంప్ అధిరోహించడం అది అపూర్వ విజయమే అవుతుంది. అమెరికా రాజకీయాల్లోనే ట్రంప్ విజయం ఓ అసాధారణ ఫీట్‌గా నిలవనున్నది. 2016 ఎన్నికల్లో తొలిసారి ట్రంప్ దేశాధ్యక్షుడిగా విజయం సాధించారు. 2020 ఎన్నికల్లో బైడెన్ చేతిలో ఆయన ఓడిపోయారు. కానీ ఎన్ని కేసులు ఉన్నా.. రెండోసారి అధ్యక్ష పీఠం కోసం ట్రంప్ పోరాడిన తీరు సంక్లిష్టమైంది. తాజా సమాచారం ప్రకారం కీలకమైన ఏడు రాష్ట్రాల్లోనూ ట్రంప్ పార్టీ హవా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అయితే 16 ఎలక్టోరల్ ఓట్లు ఉన్న పెన్సిల్వేనియా రాష్ట్రంలో కూడా ట్రంప్ పార్టీ కాస్త మెరుగ్గా ప్రదర్శిస్తున్నట్లు సమాచారం వస్తోంది. ఒకవేళ ట్రంప్ ఆ రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటే ఇక ఆయన రెండవసారి అధ్యక్షుడు కావడం సులభమే. కానీ హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన పూర్తి స్థాయి ఫలితాలు వెలుబడాలంటే మరో వారం రోజులు పట్టే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.

## అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నేపథ్యంలో భారత్ తో సంబంధాలు, భారత్ కు ఏ విధమైన ప్రయోజనం చేకూరుతుందన్న చర్చపై నిపుణులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నేపథ్యంలో భారత్ తో సంబంధాలు, భారత్ కు ఏ విధమైన ప్రయోజనం చేకూరుతుందన్న చర్చపై నిపుణులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ఎవరున్నా భారత్, అమెరికాల మధ్య సంబంధాలు స్థిరంగానే ఉంటాయని మాజీ దౌత్యవేత్త స్కంద్ తాయల్ అభిప్రాయపడ్డారు. "భారత ప్రభుత్వ దృక్కోణం నుంచి చూస్తే.. భారత్, అమెరికా సంబంధాలలో రెండు మూడు కీలక అంశాలున్నాయి. చైనాకు రష్యా దగ్గరవడానికి ప్రస్తుత యు.ఎస్ విదేశాంగ విధానం కారణమని ప్రభుత్వానికి వెలుపల ఉన్న మాలాంటి వ్యక్తులం భావిస్తున్నాం. ట్రంప్ తిరిగి వచ్చినట్లయితే ఇది మారొచ్చని చాలామంది అనుకుంటున్నారు" అని అన్నారు. తాయల్ అభిప్రాయం ప్రకారం..

## ట్రంప్ గెలుపు భారత్‌కు ప్రయోజనం?

### ట్రంప్‌కు మోడీ ఇష్టుడు.. కానీ భారత్ అంటే?

భారతదేశం రష్యాకు బలమైన మద్దతుదారు. ప్రస్తుత బైడెన్ ప్రభుత్వం దాన్ని ఇష్టపడటం లేదు. ఇది కాకుండా, అమెరికా, భారత్ సహా ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు చైనా. దీంతో ట్రంప్, బైడెన్ విధానాలు చైనా పట్ల కఠినంగానే ఉన్నాయి. పాలసీ పరంగా చూస్తే భారత్‌తో రిపబ్లికన్ ప్రభుత్వం వైఖరి మెరుగ్గానే ఉండేదని శివకాంత్ అభిప్రాయపడ్డారు. "రిపబ్లికన్ ప్రభుత్వంలో పెద్ద ఒప్పందాలు జరిగాయి. అయితే ఈసారి ప్రధాని మోడీ, డోనల్డ్ ట్రంప్ సంబంధాలు మారిపోయాయి" అని అన్నారు. "ట్రంప్ వాణిజ్య విధానం చాలా రక్షణాత్మకమైనది. ఆ అంచనాలను అందుకోవడం భారత్‌కు కష్టం కావచ్చు." అని శివకాంత్ అన్నారు. "భారత్ ఇప్పుడు తన వస్తువులను వీలైనంత త్వరగా విదేశాలకు విక్రయించాలి. అప్పుడే దేశం పురోగమిస్తుంది. ట్రంప్ ప్రభుత్వం వస్తే అది పెద్ద అడ్డంకి కావొచ్చు." అని ఆయన అభిప్రాయపడ్డారు.

## యువ ఓటర్ల మొగ్గు ట్రంప్ వైపే

ట్రంప్ ప్రచారాన్ని హారిస్ గట్టిన తిప్పికొట్టినా.. ప్రజలు ట్రంప్ వైపే మొగ్గు చూపారు. ముఖ్యంగా యువ ఓటర్లంతా రిపబ్లికన్ పార్టీ వైపే వెళ్లారు. దీంతో ట్రంప్ విజయం ఖాయమైంది. కీలకమైన స్వింగ్ రాష్ట్రాలైన జార్జియా, పెన్సిల్వేనియాలను కైవసం చేసుకున్న తర్వాత ట్రంప్ విజయం దాదాపు ఖరారు అయింది. ట్రంప్ 2016 అధ్యక్ష ఎన్నికలలో 538 ఎలక్టోరల్ ఓట్లలో 304 గెలుచుకున్నప్పటికీ ప్రజాదరణ పొందిన ఓట్లను గెలుచుకోవడంలో విఫలమయ్యారు. రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ భార్య మెలానియా ట్రంప్‌కు విజయ ప్రసంగంలో ధన్యవాదాలు తెలిపారు. ట్రంప్ తన ప్రసంగాన్ని మధ్యలోనే వదిలేసి భార్య చెంపపై ముద్దు పెట్టుకున్నాడు. "దేవుడు నా ప్రాణాన్ని ఒక కారణంతో తప్పించాడు" అని ట్రంప్ చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ తన "విక్టరీ స్పీచ్"లో ఒక హత్యాయత్నాన్ని గుర్తుచేసుకుంటూ "దేవుడు ఒక కారణం కోసం నా ప్రాణాలను విడిచిపెట్టాడు" అని పేర్కొన్నాడు.

## “ ట్రంప్ గెలుపు శుభసూచకం

అమెరికా ఐటిరంగానికి ట్రంప్ గెలుపు శుభసూచకమని, ఆర్థిక ప్రగతి విప్లవాత్మకంగా ముందుకెళ్తుందని అంచనా వేస్తున్నామని ఎన్ ఆర్ ఐ, కాంగ్రెస్ నేత కంది శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. గత కొంతకాలంగా మందగమనంతో ఉన్న మార్కెట్ కు ట్రంప్ విధానాలు మార్పును, ఉత్తేజాన్ని తీసుకువస్తాయన్నారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ కు శుభాకంక్షలు తెలిపారు.

- కంది శ్రీనివాసరెడ్డి



## అమెరికా ప్రెసిడెంట్‌కు జీతమెంత? లభించే ప్రతిఫలాలేంటి?

ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసిన అమెరికా ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. రిపబ్లికన్ పార్టీ తరపున డొనల్డ్ ట్రంప్, డెమొక్రటిక్ పార్టీ తరపున కమలా హారిస్ తలపడగా, డొనాల్డ్ ట్రంప్ సంచలన విజయం సాధించాడు. శ్వేత సౌధంలో మరోసారి అడుగుపెట్టబోతున్నారు. ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశంగా ఎక్కువమంది భావించే అమెరికాలో ట్రంప్ పై అమెరికన్లు మరోసారి నమ్మకముంచారు. అభ్యర్థిని మార్చినా డెమోక్రాట్లకు నిరాశే ఎదురైంది. ఈ ఎన్నికల్లో గెలిచిన ట్రంప్ 2025 జనవరి 20న అమెరికా ప్రెసిడెంట్ బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లపాటు అధికారంలో ఉంటారు. ఈ నేపథ్యంలో అసలు అమెరికా అధ్యక్షుల జీతభత్యాలెంత ? ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పదవిగా భావించే అమెరికా ప్రెసిడెంట్, తాను నిర్వర్తించే విధులకు ఎంత ప్రతిఫలం సంపాదిస్తారు వంటి విషయాలు తెలుసుకుందాం...

### అమెరికా ప్రెసిడెంట్‌కు ఎలాంటి సౌకర్యాలు ఉంటాయి?

అమెరికా అధ్యక్షుల సంపాదనెంత అన్నది చాలామందిలో కలిగే సందేహం. అదే సమయంలో కోట్లాది రూపాయల జీతం ఉంటుందన్న అభిప్రాయం కూడా చాలా మందికి ఉంటుంది. ఎందుకంటే ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాత్రల్లో అమెరికా అధ్యక్ష పదవి ఒకటిగా భావిస్తుంటారు కాబట్టి జీతం గురించి ఇలాంటి అంచనా ఉండడం సహజం. అయితే అమెరికా అధ్యక్షులంటే ప్రభుత్వ ఉద్యోగి. అధ్యక్ష హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలు చెల్లించే పన్నులకు జవాబుదారీగా వ్యవహరించాలి. ప్రస్తుత అధ్యక్షుని విషయానికొస్తే జో బైడెన్ వేతనం ఏడాదికి 4 లక్షల డాలర్లు. భారతీయ కరెన్సీ ప్రకారం దాని విలువ రూ. 3.40 కోట్లు. ఇది కాకుండా అధ్యక్షుని ఖర్చులకు మరో 50 వేల డాలర్లు( రూ. 42లక్షలు) అదనంగా చెల్లిస్తారు. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్. అమెరికా అధ్యక్షులయ్యే ప్రతి ఒక్కరూ ఆ భవనంలో ఉచితంగా నివసించొచ్చు. అలాగే అధ్యక్షులుగా గెలుపొందిన తర్వాత...తొలిసారి వైట్‌హౌస్ భవనంలోకి వెళ్లేటప్పుడు తమ అవసరాలకు,అభిరుచికి తగ్గట్టుగా రీమోడలింగ్ చేసుకునేందుకు లక్ష డాలర్ల ( సుమారు రూ. 84లక్షలు)కు పైగా చెల్లిస్తారు.

## అమెరికా ఉపాధ్యక్షుడు మన తెలుగు అల్లుడే

అమెరికా ఎన్నికలో రిపబ్లిక్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎంపికైన జేడీ వాన్స్ ఎవరో కాదండోయ్ మన తెలుగు వారి అల్లుడే. ఆయన భార్య ఉషా చిలుకూరి తెలుగు సంతతికి చెందిన వారే కావడం విశేషం. ఉషా చిలుకూరి ఏపీలోని విశాఖ వాసులకు బంధువు. గత సంవత్సరం వరకూ విశాఖలో సుపరిచిత సెంచూరియన్, ఆంధ్ర యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసర్గా సేవలు అందించిన శాంతమ్మ మనుమరాలే ఈ ఉషా చిలుకూరి. బుధవారం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జేడీ వాన్స్ అమెరికా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన నేపథ్యంలో ఆయన సతీమణి ఉషా చిలుకూరి పేరు ఒక్కసారిగా మళ్లీ మార్మోగిపోతోంది.



ఉషాకు విశాఖపట్నంలో బంధువులు ఉన్నారు. 90 ఏళ్ల వయసులోనూ విద్యార్థులకు పాఠాలు చెప్పడంతోపాటు పరిశోధనలు చేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు ఉషా మనవరాలి వరుస అవుతారు. కొన్నేళ్ల కిందట ప్రొఫెసర్ శాంతమ్మ భర్త చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి మృతి చెందారు. చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి సోదరుడు రామశాస్త్రి కుమారుడైన రాధాకృష్ణ కుమార్తె ఉషా. ఈ నేపథ్యంలో అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్‌ను రిపబ్లికన్ పార్టీ ఎంపిక చేయడంపై శాంతమ్మ ఆనందం వ్యక్తం చేసింది. ఉషా తల్లిదండ్రులు ఎప్పుడో అమెరికాలో స్థిరపడ్డారని ఆమె తెలిపారు. దీంతో ఉషా అంతగా పరిచయం లేదని చెప్పారు. జేడీ వాన్స్ తమ బంధువు అని తెలిశాక పలువురు ఫోన్ చేసి అభినందనలు తెలిపారని శాంతమ్మ వివరించారు.

# ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ

“ దేశ రాజధాని ఢిల్లీలో గాలి కాలుష్యం మరింత అధ్వాన్నంగా మారుతోంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం.. గాలి నాణ్యత సూచిక 382కి చేరుకోవడంతో ఆదివారం ఢిల్లీలో గాలి నాణ్యత చాలా పేలవమైనదిగా నమోదైంది. డేటా ప్రకారం.. ఢిల్లీ నగరం ‘తీవ్రమైన’ కేటగిరీ (ఏక్యూఐ 400 అంతకంటే ఎక్కువ)లోకి ప్రవేశించే దశలో ఉంది. దాంతో, ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన నగరంగా ఢిల్లీ మరోసారి నిలిచింది. గాలి నాణ్యత పరిస్థితిని తగ్గించడానికి ప్రయత్నాలు చేసినప్పటికీ.. కాలుష్య స్థాయిలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ఢిల్లీ నివాసితులలో తీవ్ర ఆందోళనలను కలిగిస్తోంది. ఆసక్తికరమైన విషయమేమిటంటే.. దేశ రాజధాని ఢిల్లీలోని గాలి నాణ్యతలో కొద్దిగా క్షీణత నమోదైంది. అయితే, వ్యవసాయ వ్యర్థాల కాలుష్యం గణనీయంగా తగ్గింది. శనివారం నాటికి ఢిల్లీ కాలుష్యంలో కేవలం 15 శాతం మాత్రమే వ్యవసాయ వ్యర్థాలు ఉండగా, శుక్రవారం నాటికి 35 శాతం కన్నా ఎక్కువగా తగ్గింది. ఢిల్లీ గాలి నాణ్యత క్షీణించడానికి ఇతర అంశాలు కూడా గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయని ఈ తగ్గింపు సూచిస్తుంది. - మహా

వాహన ఉద్గారాలు, పారిశ్రామిక కార్యకలాపాలు, నిర్మాణ ధూళి, ఢిల్లీ కాలుష్యానికి ప్రధాన కారకులుగా చెప్పవచ్చు. ఈ మూలాలు గాలిలోకి హానికరమైన రేణువులు, వాయువులను విడుదల చేస్తూనే ఉన్నాయి. నగరంలో భౌగోళిక, వాతావరణ పరిస్థితులతో కలిపి తరచుగా భూమికి దగ్గరగా ఉన్న కాలుష్య కారకాలను బంధిస్తాయి. చలికాలం సమీపిస్తున్న కొద్దీ ఉష్ణోగ్రతలలో తగ్గుదల, గాలి నమూనాలలో మార్పును సూచిస్తుంది.

## డజనుకు పైగా పర్యవేక్షణ స్టేషన్లు

దేశ రాజధాని ఏక్యూఐ ‘తీవ్రమైన’ కేటగిరీ అంచున ఉంది. అనేక పర్యవేక్షణ స్టేషన్లు ఇప్పటికే భయంకరమైన గణాంకాలను నివేదిస్తున్నాయి. ఢిల్లీలో విస్తరించి ఉన్న 40 స్టేషన్లలో ఆదివారం నాటికి డజనుకు పైగా ‘తీవ్రమైన’ కేటగిరీలోకి ప్రవేశించాయి. ఆనంద్ విహార్, అశోక్ విహార్, బవానా, ద్వారకా, జహంగీర్‌పురి, ముండ్కా, నజఫ్‌గఢ్, లజ్‌పత్ నగర్, పట్‌పర్‌గంజ్, వివేక్ విహార్, రోహిణి, పంజాబీ బాగ్, వజీర్‌పూర్‌లోని రెండు స్టేషన్‌లు ఏక్యూఐ స్థాయిలకు చేరుకున్నాయి. వీటిలో ఆనంద్ విహార్ ఏక్యూఐ 436తో అగ్రస్థానంలో ఉంది. రోహిణి 435 వద్ద లజ్‌పత్ నగర్ వద్ద 430, పంజాబీ బాగ్ 425 వద్ద ఉన్నాయి. ఈ గణాంకాలు దేశ రాజధానిలో ఉన్న ప్రమాదకర గాలి నాణ్యత స్థాయిలను సూచిస్తున్నాయి.

## ఎన్‌సీఆర్‌లో ఆందోళనకర పరిస్థితులు

ఎన్‌సీఆర్‌లో కూడా ఇదే పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. హర్యానాలోని బహదూర్‌ఘర్‌లో ఏక్యూఐ ప్రమాదకరమైన స్థాయిలు 335, సోనిపట్ 321, గురుగ్రామ్ 281 వద్ద ఉండగా, యూపీలోని నోయిడా 313, గ్రేటర్ నోయిడా 248, ఘజియాబాద్ 290, హాపూర్ 280గా నమోదయ్యాయి. ఈ సంఖ్యలను పరిశీలిస్తే.. ఈ గాలి కాలుష్య సమస్య ఢిల్లీకి మించి విస్తరించి మరింత ప్రభావితం చేస్తుందని సూచిస్తున్నాయి. స్థానిక కాలుష్య వనరులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, భారీ ఉద్గారాల కలయిక ఈ వార్షిక సంక్షోభానికి దారితీస్తుంది. అదనంగా, పొరుగు రాష్ట్రాల్లో వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం వల్ల పరిస్థితి మరింత దిగజారింది. ఢిల్లీలో ఇప్పటికే గాలి నాణ్యత క్షీణించడంతో ప్రమాదకర స్థాయికి చేరుకుంది.



# శ్వేతసౌధ విజేత

అమెరికా దేశాధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. దీంతో ఆయనకు వివిధ దేశాధ్యక్షుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. 47వ దేశాధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్.. జనవరిలో దేశాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. డొనాల్డ్ ట్రంప్ అంచనాలను మించిన విజయం అందుకున్నారు. ప్రచార పద్ధతులు ఎలా ఉన్నా.. ఎన్నికల్లో అంతిమంగా గెలుపే కీలకం. ట్రంప్ మొదటి నుంచి అమెరికా ఫస్ట్ అనే విధానాన్నే పాటిస్తానని చెబుతున్నారు. అమెరికా అంటే ప్రపంచానికి పెద్దన్నగా పేరుంది. ఒక్క అమెరికా విషయాలో ప్రపంచంలోని ఇతర విషయాలు అమెరికాపై మొదటి నుండీ అధిక ప్రభావం చూపేవి. కానీ మోడీ వచ్చాక ఎన్నికల ప్రచార పద్ధతులు సమూలంగా మార్చేశారు. ప్రత్యర్థిని ఎంత వీలైతే అంత దూషించడం, దుర్భషలాడడం బలహీనుడిని చేసేందుకు శతధా ప్రయత్నించడం ట్రంప్ ప్రచారంలోనే మొదట కనిపించింది. భిన్నమైన ప్రచార శైలితో రెండుసార్లు మహిళా నేతలను ఓడించి శ్వేతసౌధ రారాజు అయ్యారు. తొలిసారి ట్రంప్ హిల్లరీ క్లింటన్ ను ఓడించి అధ్యక్షుడు కాగా, ఈ సారి కమలాహారిస్ ను ఓడించారు. మహిళలు తన ప్రత్యర్థులుగా ఉన్న సందర్భాల్లోనే ట్రంప్ విజయం సాధించినా, గతం కంటే ఈసారి తన అవసరాన్ని అమెరికన్లు అధికంగా గుర్తించారు. దౌత్యపరంగా ట్రంప్ విధానాలు అనేక దేశాల్లో మార్పుచేర్పులు చేయనున్నాయి. డోనాల్డ్ ట్రంప్ మొదటిసారి అమెరికా అధ్యక్షునిగా ఎన్నికయిన తర్వాత తన విదేశీ పర్యటనను సౌదీ అరేబియా నుంచి ప్రారంభించారు. తద్వారా మధ్య ప్రాచ్య అరబ్బు ప్రాంతం పట్ల తనకున్న ప్రాధాన్యతను చాటారు. జెరుసాలం మూమ్మాటికి ఇజ్రాయేల్‌కు చెందాలని చెప్పిన డోనాల్డ్ ట్రంప్‌కు కీలక అరబ్బు పాలకులందరితో పాటు ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమీన్ నెతన్యహుతో కూడ సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్ పై వ్యతిరేకతతో ముస్లింలు ఎక్కువగా ట్రంప్ కు మద్దతు పలికినట్లు పోల్ ట్రెండ్స్ స్పష్టం చేస్తున్నాయి. ప్రధాని మోడీతో ఉన్న స్నేహ సంబంధాల రీత్యా అమెరికా భారత్ మధ్య ఉన్న వాణిజ్య బంధాల రీత్యా ఈ ఎన్నికలు ఎంతో కీలకమైనవి. ట్రంప్ లాంటి దుడుకు స్వభావం ఉన్న వారైతేనే మార్కెట్ లో ప్రకంపనలు వస్తాయన్న అంచనాలతో భారతీయులు కూడా ట్రంప్ రాకను స్వాగతించారు. కమలాహారిస్ భారత సంతతికి చెందినా మోడీ నేరుగా ట్రంప్ కు సంఘీభావం ప్రకటించారు. తొలి దఫా అధ్యక్షుడిగా పనిచేసిన నాటి నుంచి తాజా ఎన్నికల వరకు ‘అమెరికా ఫస్ట్’ అనే నినాదంతో డొనాల్డ్ ట్రంప్ పనిచేశారు. అమెరికా విదేశాంగ విధానాన్ని ధృఢంగా పునరుద్ధరించుతానంటూ ప్రచార సమయంలోనే గట్టిగానే చెప్పారు. అయితే భారత ప్రధాని నరేంద్ర మోదీ, ట్రంప్ మధ్య స్నేహబంధం ఉంది. ‘హౌడీ, మోడీ!’, ‘నమోస్తే ట్రంప్’ వంటి ఈవెంట్‌లలో మోడీతో పాటు ట్రంప్ కూడా స్వయంగా పాల్గొన్నారు.

ట్రంప్ గత పాలనలో భారత్‌అమెరికా సంబంధాలు బలంగానే ఉన్నాయని వీటిని బట్టి చెప్పవచ్చు. మరి ట్రంప్ 2.0 పాలనలో అవకాశాలతో పాటు సవాళ్లు కూడా ఎదురుకావచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి. అమెరికాకు ప్రధాన వ్యూహాత్మక భాగస్వామి అయిన ఇండియాకు వాణిజ్యం, ఇమ్మిగ్రేషన్, సైనిక సహకారం, దౌత్యం వంటి అంశాల్లో ట్రంప్ తీసుకునే నిర్ణయాలు కీలకంగా మారనున్నాయి. అమెరికా, భారత్, జపాన్, ఆస్ట్రేలియా సభ్య దేశాలుగా ఉన్న ‘క్వాడ్’ను ట్రంప్ హయాంలో మరింత బలోపేతం చేసే అవకాశాలున్నాయి. చైనాకు కౌంటర్‌గా క్వాడ్ బలోపేతం జరుగుతోంది. సభ్య దేశాల మధ్య ఆయుధ విక్రయాలు, సాంకేతికత బదిలీలు, ఉమ్మడి సైనిక విన్యాసాలు వంటి మరింత రక్షణ సహకారాన్ని ట్రంప్ 2.0 హయాంలో ఆశించవచ్చు. ఇక ఉగ్రవాద నిరోధం విషయంలో కూడా భారత లక్ష్యాలకు అనుకూలంగా ట్రంప్ ప్రభుత్వం పనిచేసే అవకాశాలు ఉన్నాయి. భారత్ విషయానికి వస్తే అమెరికాతో వాణిజ్యం బంధం చాలా ముఖ్యమైనది. విదేశీ ఉత్పత్తులపై భారత్ అత్యధిక సుంకాలను విధిస్తోందంటూ గత పాలనలో ట్రంప్ ఆరోపించారు. పరస్పర పన్నును ప్రవేశపెట్టాలని కూడా ఆయన అన్నారు. తిరిగి అధికారంలోకి రావడంతో ఇప్పుడెలా వ్యవహరిస్తారో చూడాలి. ట్యాక్సలు ఏమైనా ప్రవేశపెడతారా అనేది వేచిచూడాలి. ఇక భారత ఐటీ, ఫార్మాస్యూటికల్, టెక్స్‌టైల్స్ రంగాలు ఎక్కువగా అమెరికాపై ఆధారపడుతుంటాయి. వీటి విషయంలో ట్రంప్ ప్రభుత్వ వైఖరి ఎలా ఉంటుందో చూడాలి. వీటితో పాటు ఇమిగ్రేషన్ విధానం కూడా అత్యంత కీలకమైనది. మొత్తంగా ట్రంప్ 2.0 పాలన భారతీయులను, భారత్ ను ఎలా ప్రభావితం చేస్తుందన్నది ముందుముందు తెలుస్తుంది.



# 1100 కోట్ల పనులను 5500 కోట్లకు ఎలా పెంచారు?

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్:** కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ప్రాజెక్టను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ముందే ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా రేవంత్ రెడ్డి ఉద్యోగం పోయినట్లు పోతుందని హెచ్చరించారు.

**కేబినెట్ మంత్రికి ఎలా ఇస్తారు?**

కేబినెట్ లో కూర్చున్న మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి ఈ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయమన్న అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దేశంలో చట్టాలు ఉన్నాయా? ఇంత బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ఈడీ లు విజిలెన్స్ లు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళ్లు మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. కోహినూర్ హోటల్ లో అదానీ కాళ్లు మొక్కి ఏం కాకుండా పొంగులేటి బతిమిలాడుకున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్రం సంస్థలు ఎందుకు విచారణ జరపటం లేదు.. సీవీసీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు .

**పొంగులేటి జైలుకే**

పొంగులేటి అరెస్ట్ అవుతాడంటూ అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని కేటీఆర్ సెటైర్ వేశారు. నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, మేఘా కృష్ణారెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. అమృత్ టెండర్లను కూడా పొంగులేటి కంపెనీకి ఇచ్చారని అన్నారు. రాఘవ కంపెనీని కూడా గతంలో రేవంత్ రెడ్డి తిట్టాడని.. ఇప్పుడు మాత్రం ఆ కంపెనీకి పనులు ఇస్తున్నాడని విమర్శించారు. మూసీని కూడా టెండర్లు కాకముందే మేఘాకు ఇవ్వాలని అన్ని ఏర్పాట్లు చేసేశారని అన్నారు. గోదావరి నీళ్లను హైదరాబాద్ కు తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో అయిపోయే దానికి రూ. 5500 కోట్ల భారీ స్కాం చేయబోతున్నారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు మాట్లాడటం కాదని.. ఆర్ఆర్ ట్యాక్స్ అన్నారు కదా.. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడ నిరాటకంగా ఆర్ ఆర్ ట్యాక్స్ తో పాటు బిల్డర్ల నుంచి గజానికి వంద వసూలు చేస్తున్నారని తెలిపారు. అయినా కేంద్రం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ఇంత అరాచకంగా కుంభకోణాలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో జరిగిన ఈడీ సోదాలపై ఇప్పటి వరకు ఎందుకు బీజేపీ మాట్లాడటం లేదని ప్రశ్నించారు. అదానీతో మీ సంబంధాలు ఏ విధంగా బలపడుతున్నాయో మాకు తెలుసని వ్యాఖ్యానించారు. మీ కుంభకోణాలను బయటపెడుతున్నందుకు మమ్మల్ని ఇబ్బంది పెట్టే పని చేస్తారని.. అయినా సరే ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో ఈడీ దాడులపై ఇప్పటి వరకు స్పందించకపోవటం అంటే బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయ్యిందన్నది స్పష్టంగా తెలిసిపోతుందని కేటీఆర్ అన్నారు. సుంకిశాల ప్రమాదానికి సంబంధించిన కమిటీ రిపోర్ట్ ను బయట పెట్టటంతో ఇప్పుడు ఆ కమిటీ రిపోర్ట్ ను రేవంత్ రెడ్డి తారుమారు చేసిన చేస్తారని ఆరోపించారు. వెంటనే ఆ రిపోర్ట్ ను బయటపెట్టాలని అన్నారు. లేదంటే ఆ కమిటీ రిపోర్ట్ ను ఏదో చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీజేపోళ్లు నిద్రపోతున్నారా? నిజాయితీ ఉంటే ఎందుకు విచారణ జరపటం లేదని ప్రశ్నించారు.

### గౌతమ్ అదానీ కొడుకుతో చర్చలు

ఎన్నికల్లో ప్రయోజనం కోసం మేడిగడ్డలో ఓ పర్రెను పట్టుకొని లక్ష కోట్ల కుంభకోణం అన్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు మేడిగడ్డ పర్రె విషయంలో ఈ అరాచక శక్తులే ఏదో కుట్ర చేశారని తన అనుమానం అని అన్నారు. మేడిగడ్డ వద్ద ఇప్పటికీ రిపేర్లు చేయకుండా అది కొట్టుకుపోవాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమృత్ టెండర్లను ముఖ్యమంత్రి బావమరిదికి రూ. 11 వందల కోట్ల పనులను ఎలా ఇస్తారంటూ కేంద్రమంత్రి నేను ఉత్తరం రాస్తే ఇప్పటి వరకు స్పందన లేదని తెలిపారు. గౌతమ్ అదానీ కొడుకుతో నాలుగు గంటల పాటు రేవంత్ రెడ్డి ఇంట్లోనే చర్చలు జరిపారని తెలిపారు. మోదీ కోసం దామగుండం, అదానీకి సిమెంట్ ఫ్యాక్టరీ, మేఘా కృష్ణా రెడ్డికి అన్ని ప్రాజెక్ట్ లు ఇస్తున్నారని అన్నారు. రాయదుర్గంలో 84 ఎకరాలను కూడా ఆదానీకి అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎవ్వరు, ఎప్పడు అరెస్ట్ అవుతారో మంత్రి చెబుతాడా ? వీళ్లు ప్రభుత్వం నడుపుతున్నారా.. సర్కస్ నడుపుతున్నారా అని మండిపడ్డారు. ఈ బీజేపీ, కాంగ్రెస్ నాయకుల బాగోతాలను బట్టలిప్పి ప్రజల ముందు నగ్నంగా నిలబెడతామని స్పష్టం చేశారు.

---

## గుంతలతో గుట్టుక్కుమంటున్న ప్రాణాలు

- ప్రజలు మీదకి దూసుకొస్తున్న వాహనాలు
- కనీసం ప్యాచ్ వర్క్ లు ఐనా పూడ్చి ప్రమాదాల నుండి కాపాడాలి అంటున్న వాహనదారులు




**కల్లూరు, నవంబర్ 06, మహా:** మండల పరిధి పేరువంచ గ్రామ పంచాయితీలో ఎన్టీఆర్ కాలనీ సమీపంలో రోజు దిన దిన గండంగా ఉందని ప్రమాదాల నుండి కాపాడాలని కోరుతున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు గుంతల మయం కావడంతో రోజుకో ప్రమాదం జరిగి ప్రాణాలు గుటుక్కుమనేలా ఉన్నాయి.గత కొన్ని రోజులు క్రితం కారు ప్రమాదంతో 8 మంది పాదాచారుల పైకి దూసుకెళ్లిన సంఘటన మరువక ముందే మరో ప్రమాదం ఇలా ప్రమాదాల నుండి తేరుకొనే సమయానికి మళ్ళీ ప్రమాదం జరగడం వల్ల ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన నివాసాల వారు భయబ్రాంతులకు గురవుతున్నట్లు తెలుపుతున్నారు.వేగంగా వస్తున్న వాహనాలు రోడ్డు గుంతలు ఉండటం వల్ల రోడ్డు సైడ్ దిగుతున్నాయి.ఆ సమయం లో వాహనాలు అదుపు తప్పి రాత్రి పూట నిద్రించే సమయంలో ప్రమాదం జరిగి ఇళ్ల మీదకు వాహనాలు వస్తాయని కంటి మీద కునుకు కరువైతుందని అంటున్న నివాసులు.తక్షణమే ఆర్ అండ్ బి శాఖ వారు స్పందించి రోడ్డు కి గుంతలు పుడ్చే కార్యక్రమం చేపట్టి ప్రమాదాల నుండి కాపాడాలని ప్రజలు,వాహన దారులు కోరుకుంటున్నారు.

---

## బిజెపి పార్టీలో చేరడానికి ప్రజల ఉత్సాహంగా ఉన్నారు




- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ శీలం పాపారావు
- అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తున్న బిజెపి
- దేశ సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోడీ పాలన

**మధిర, నవంబర్ 6, మహా:** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవడానికి ప్రజలు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ సేలం పాపారావు అన్నారు బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్ లో భాగంగా ఆయన మధిర పట్టణంలో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ప్రత్యేకంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా పట్టణం లో లాడక్ బజారు ఏరియాలో, 189,190 పోలింగ్ బూత్ లల్లో సభ్యత్వలు నమోదు చేయించటం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ లో సభ్యులుగా చేరటానికి ప్రజలు ముఖ్యంగా యువత ముందుకు రావటం సొంతోషం అని అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ పరిపాలన సాగిస్తుందని ప్రధాని మోడీ దేశ సంక్షేమం కట్టుబడి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు రాబోయే రోజుల్లో తెలంగాణ లో అధికారం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు పట్టణ అధ్యక్షులు, పాపట్ల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, దేవరకొండ కోటేశ్వరరావు సీనియర్ నాయకులు, గడ్డం శ్రీహరి ప్రధానకార్యదర్శి, పగడాల నాగేంద్రబాబు ఖమ్మం టౌన్ ప్రధాన కార్యదర్శి, గడిలా నరేష్ మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

---

## కులగణనపై పూర్తిగా అవగాహన కల్పించాలి

**సిపిఐ మధిర మండల కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ**



**మధిర, నవంబర్ 6, మహా:** ఏ వార్డులలో ఏ సమయంలో జరుగుతుందో తెలియటం లేదు. ఇతర ప్రాంతాల్లో ఉపాధి కోసం వెళ్లినవారు వచ్చే అవకాశం ఉంది. మధిర మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల ప్రజలు కులగణన సర్వేపై అవగాహన లేక ప్రజలు ఏ వార్డులలో ఎప్పుడు అధికారులు వస్తారో అర్థం కాక గందరగోళంలో ఉన్నారని భారతీయ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ కోరారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అధికారులు కుల గణనకు ఎప్పుడు వస్తారో మీడియా ద్వారా తెలియజేస్తే ఉపాధి కోసం పోరుగు ఊర్లో ఉండేవారు ఆ సమయానికి అందుబాటులో ఉండి వారి యొక్క పూర్తి సమాచారాన్ని అధికారులకు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది అన్నారు. కావున మున్సిపల్ కమిషనర్ ఈ విషయంపై ఒక్కసారి పరిశీలన చేసి అధికారుల్ని వార్డులోకి పంపితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ గందరగోళంలో నుంచి ప్రశాంతంగా కులగణన సర్వే ఉపయోగపడుతుందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని ఇట్టి విషయమై ప్రభుత్వ అధికారులు మరోసారి పునరా ఆలోచన చేసుకొని ప్రజలకు పూర్తి సమాచారం ముందుగా ఇవ్వాలని కోరారు.

---

## అనుమానాస్పద స్థితిలో 16 మేకలు మృతి



**టేకులపల్లి, నవంబర్ 06, మహా:** అనుమానస్పద స్థితిలో 16 మేకలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన జబ్బా వెంకటేశ్వర్లు కు చెందిన 30 మేకలను కాపరి మేత కోసం సమీప కోయగూడెం ఓసి వైపు తీసుకువెళ్లారు.మేతమేస్తున్న క్రమంలో మధ్యాహ్న సమయంలో 30 మేకల్లో 16 మేకలు అపస్మారక స్థితిలోకి పోయి ఆ తర్వాత కాసేపటికి మృతి చెందాయి. బోడు ఎస్ఐ పొడిశెట్టి శ్రీకాంత్ చేరుకుని మేకల మృతి పై దర్యాప్తు చేపట్టారు. తనకు న్యాయం చేయాలని రైతు జబ్బా వెంకటేశ్వర్లు కోరుతున్నాడు. నాలుగు నెలల క్రితం కూడా ఇదే తరహాలో కోయగూడెం ఓసి సమీపంలో నాలుగు మేకలు మృతి చెందాయని బాధిత రైతులు ఆరోపించారు. చనిపోయిన మేకలను సేకరించి కోయగూడెం మైన్ ప్రధాన రహదారి మీద అడ్డంగా పెట్టి మేకల బాధితులకు న్యాయం చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అలా ఎందుకు చనిపోతున్నాయని, గాలిలో విషవాయుపులు ఏవైనా వెలువడుతున్నాయా, ఎంక్వైరీ చేపించి రిపోర్టును సింగరేణి అధికారులు తెప్పివ్వాలని, ఇలా మాకు జరిగిన అన్యాయం ఏ రైతులకు జరగద్దని ఆరోపించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ సింగరేణిఅధికారులతో చర్చించారు. బేతంపూడి ఫీఏసీఎస్ సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు మేకల రైతుకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, బోడు ఎస్సై పీ.శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత రైతులు అధికారులతో న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

---

## మా పంటలకు నష్టం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ఏటూరు నాగారం నవంబర్ 6, మహా :** ఆదివాసి పంట పొలాలపై ఎమ్మార్వో అత్యుత్సాహం చూపిస్తున్నారని ఎక్యాల గ్రామానికి చెందిన ఈక మహాలక్ష్మి, బూర్క చంద్రకళ, దుబ్బ కన్నమ్మలు ఆరోపించారు. మంగళవారం తెల్లవారుజామున శివారులోని యాలం నరసయ్య వ్యవసాయ భూమి సర్వే నంబర్ 97/ఆ లో 12 ఎకరాల మెట్ట భూమి ఉందని.. తాము ముగ్గురు కలిసి 8 ఎకరాలలో మినుములు, నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంటలు పండిస్తున్నామని.. అట్టి పంటను ఫెరికల్చర్ అధికారుల తప్పుడు మాటలు పట్టుకుని ఏటూరు నాగారం ఎమ్మార్వో ఎలాంటి సమాచారం లేకుండా తెల్లవారుజామున 4:00 గంటల సమయంలో నాలుగు డోజర్లతో పోలీసుల సహాయంతోటి పంటను ధ్వంసం చేయడం జరిగిందని ఆరోపించారు. ఈ విషయంపై ఎమ్మార్వో, పోలీసులు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తెల్లవారుజామున దొంగతనంగా ఎందుకు ధ్వంసం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇట్టి భూమి కోర్టు వివాదంలోకూడా ఉందని.. ఈ విషయం ఎమ్మార్వో కు తెలుసని..పంట ధ్వంసం వల్ల సుమారుగా 8 లక్షల రూపాయలు నష్టం వచ్చిందని బోరున విలపించారు. ఆదివాసి మహిళలపై తహసిల్దార్ చేసిన దౌర్జన్యానికి చర్యలు తీసుకోవాలని మా భూముల జోలికి రావద్దని జిల్లా కలెక్టర్ ని ఈ సందర్భంగా గ్రామ మహిళలు కోరారు.

---

## సామాజిక కుల గణన సర్వేకు సహకరించండి

**ఏడవ వార్డు మేడికొండ కళ్యాణి కిరణ్**



**మధిర, నవంబర్ 6,మహా:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక కుల గణన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించి తమ సమాచారాన్ని అధికార సిబ్బందికి అందజేయాలని ఏడవ వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్ పిలుపునిచ్చారు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ మరియు కులగణన సర్వేకు సంబందించిన డోర్ పోస్టర్లు అంటించే కార్యక్రమంను మడుపల్లి ఏడవ వార్డులో వారు పర్యవేక్షించటం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణి కిరణ్ మాట్లాడుతూ సర్వే రెండు రోజులలో మొదలవుతుందని, అధికారులే మీ ఇంటి వద్దకు వచ్చి పూర్తి వివరాలు సేకరిస్తారని అలాగే ఎలాంటి పత్రాలు, జిరాక్స్ ఇవ్వవలసిన అవసరం లేదని మరియు మున్సిపాలిటీ, గ్రామం అనే తేడా లేకుండా ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రజలందరూ ఎలాంటి తప్పు ఒప్పులకు తావు లేకుండా వారి కుటుంబ సమాచారాన్ని అధికారులకు అందజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సతీష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

---

## పాదయాత్ర అంటూ కేటిఆర్ కొత్త డ్రామా...



**ఏటూరు నాగారం, నవంబర్ 6:** కేటీఆర్ పాదయాత్ర అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడని ఏటూరునాగారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం రఘు మాట్లాడుతూ.. రైతులు నిరుద్యోగులు మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని చాటింపు వేయడానికి పాదయాత్ర చేస్తావా...అని ఎద్దేవాచేశారు తెరాస ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే గ్రామ సర్పంచ్ లకు బిల్లులను చెల్లించలేదని.. సర్పంచులకు 2021 నుండి చేసిన పనులకు బిల్లులు తెరాస ప్రభుత్వం ఇవ్వలేదని కెసిఆర్ పాలనలో సర్పంచులు, రైతులు బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకున్న ఘనత కేసిఆర్ కి దక్కిందన్నారు. తెరాస ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడే సర్పంచుల ఆత్మహత్యలు జరిగాయని గుర్తు చేశారు. తెరాస ప్రభుత్వం గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిందిని.. తెరాస నాయకులు సోయ లేక కల్లు తాగిన కోతిలాగా మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. తెరాస పార్టీ హామీలను నెరవేర్చనందుకే ప్రజలు తిరస్కరించారని.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం 2014జూన్ 2వ తారీకున దేశములోనే రెండవ ధనిక రాష్ట్రంగా 29వ రాష్ట్రంగా 17000 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో ఏర్పడినది. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి తొమ్మిది సంవత్సరాల తర్వాత 5 లక్షల కోట్ల అప్పు చేసిండు. నీళ్లు నిధులు నియామకాలు అని అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క కుటుంబానికి ఉద్యోగం రాలేదు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. నిరుద్యోగులను మోసం చేసిండు, దళితులను మోసం చేసిండు, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని వారిని మోసం చేసిండు, రైతు రుణమాఫీ చేస్తానని రైతులకు మోసం చేసిండు, పది సంవత్సరాల తర్వాత బిడ్డలను బిర్లా చేసిండు, కొడుకును టటాను చేసిండు, అల్లుడ్ని అంబానీ చేసిండు, తెలంగాణను అప్పుల పాలు చేసిండు. వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసింద్రు అన్నారు. ఇప్పుడు పాదయాత్ర అంటూ కొత్తగా డ్రామాలు వేస్తున్న కేటీఆర్ పై రఘు మండిపడ్డారు.

---

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**ఏటూరునాగారం నవంబర్ 6, మహా:** విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రసంగం అధ్యక్షుడు పాల్త్యా సారయ్య పేర్కొన్నారు. ములుగు జిల్లా విశ్రాంత ఉద్యోగుల ఐదవ కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలోని ఐటీడీఏ కమ్యూనిటీ హాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ 70 సంవత్సరాలు పూర్తయిన సీనియర్ సిటిజన్స్ పీఎంజేఏవై హెల్త్ కార్డ్ పొందవచ్చన్నారు. సి వి పి రికవరీ 135 వాయిదాలు పూర్తయిన వారికి రికవరీ నిలిపివేసే అవకాశం ఉన్నదని గతంలో 15 సంవత్సరాలు 185 వాయిదారు రికవరీ చేసే వారన్నారు. సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. పెండింగ్లో డిఏ/బిఆర్‌లు మంజూరు చేయాలని, పిఆర్‌సి వెంటనే అమలు చేయాలని, నగదు రహిత వైద్య అభిప్రాయాలు కల్పించాలన్నారు. సివిపి రికవరీ 180 వాయిదాలకు బదులుగా 135 వాయిదాలు నిలిపివేయాలని.. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని.. అన్ని జిల్లా కేంద్రాల్లోని వెల్నెస్ కేంద్రాల్లో పూర్తిస్థాయి వైద్యం ఉండే విధంగా ఏర్పాటు చేయాలని తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో భానోత్ చేవ్లా, లక్ష్మీనరసయ్య, పోరిక శ్యామల కాల్వ సుందర్రావు సిహెచ్ పుల్లయ్య, సర్వే పోరిక నంద, భూషణం, కే రమేష్, రామ్మూర్తి, జిల్లా వాదులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ ఏర్పాటు చేయండి

## కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌ని యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్స్ గా అప్ గ్రేడ్ చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల వినతి.. సానుకూలంగా స్పందించిన సీఎం

**ఖమ్మం , నవంబర్ 6 , మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం లో ఇప్పటికే ఉన్న కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ను అప్ గ్రేడ్ చేస్తూ, యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ గా చేయాలని ముఖ్యమంత్రి ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తగూడెంలో అనేక ఇండస్ట్రీయల్ కంపెనీలు ఉన్నాయని, సింగరేణి కాలరీస్ కంపెనీ ప్రధాన కార్యాలయం కూడా అక్కడే ఉందని, అంతేకాకుండా టీఎస్ జెన్కో, నవ భారత్ వెంచర్స్, బయ్యారం మైన్స్, మైలారం కాపర్ మైన్స్, ఎన్ఎండిసి లాంటివి ఉన్నాయని తెలియజేస్తూ, ఇప్పటికే అక్కడ ఉన్నటువంటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఇంతకుముందు స్కూల్ ఆఫ్ మైన్స్) ని అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ గా చేయాలని ముఖ్యమంత్రి ని కోరారు. కొత్తగూడెం ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు జిల్లా కేంద్రంగా ఉందని వివరించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నేషనల్ హైవే లతో రవాణా వ్యవస్థకు అనువైన ప్రాంతంగా



ఉందన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల విద్యార్థులందరికీ కొత్తగూడెంయూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి తుమ్మల చెప్పారు. అన్ని వనరులు ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ని యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్స్ గా అప్ గ్రేడ్ చేస్తే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయన్నారు. అదేవిధంగా అప్ గ్రేడ్ చేసిన యూనివర్సిటీలో యూ.జి, మాస్టర్స్, పి.హెచ్.డి ప్రోగ్రాంలలో భూగర్భశాస్త్రం, ఎన్విరాన్ మెంటల్ సైన్స్, జియో ఫిజిక్స్, జియో కెమిస్ట్రీ లాంటి ప్రోగ్రాంలు అదనంగా చేర్చి, భూగర్భశాస్త్ర, ఖనిజశాస్త్రం, ఎన్విరాన్ మెంటల్ సైన్స్, జియో కెమిస్ట్రీ, మరియు జియో ఫిజిక్స్ లలో ప్రత్యేక విద్య మరియు శిక్షణని అందించాలని కోరారు. ఈ విధంగా చేసినట్లయితే ఈ విషయాలలో భారతదేశంలోనే మొట్టమొదటి యూనివర్సిటీ అవుతుందని మంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ ద్వారా విద్యార్థులకు ఎర్త్ సైన్స్ లో మంచి విద్యను అందించడంతో పాటు, ఆర్థికాభివృద్ధికి, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, పర్యావరణాన్ని కాపాడుకోవడంలో, ఇండస్ట్రీ మరియు విద్య రెండిటిని సమన్వయం చేసుకుంటూ విద్యను అభ్యసించడానికి అవకాశం ఏర్పడుతుందని మంత్రి అన్నారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తు, మంత్రి కోరిన విధంగా త్వరలోనే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ని యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ గా మారుస్తూ, దానికి సంబంధించిన అదనపు డిపార్ట్ మెంట్లను కూడా చేర్చడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించిన ఆర్డీఓ



**టేకులపల్లి, నవంబర్ 06, మహా:** మండలంలోని సులానగర్ గ్రామంలో అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సోషియో ఎకనామిక్ ఇంటింటి సర్వేను పరిశీలించిన కొత్తగూడెం ఆర్డీఓ డి.మధు బుధవారం టేకులపల్లి మండలం సులానగర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కొత్తగూడెం ఆర్డీఓ మధు పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో మొత్తం ఇళ్లు ఎన్ని,ఎన్యూమరేటర్లు, సూ పర్వైజర్లకు, అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగభవాని, ఎంపీడీఓ రవీంద్ర రావు, ఎంపీఓ గణేష్ గాంధీ, పంచాయితీ కార్యదర్శి పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రతీరోజు పౌష్టికాహారాన్ని అందించాలి



## తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్

**బోనకల్ ,నవంబర్ 6 ,మహా :** మండలం పరిధిలోని ముష్టికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి బుధవారం మధ్యాహ్న భోజన తనిఖీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,ఎంపీడీవో ఆర్ రమాదేవి,మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు స్వయంగా విద్యార్థులతొ కలిసి భోజనాన్ని తిన్నారు.అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజనంలో భాగంగా పౌష్టికాహారాన్ని పంపిణీ చేయాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు.

# అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం

## గోకినెపల్లి ప్రభాకర్

**అశ్వారావుపేట, నవంబర్ 06, మహా :** అశ్వారావుపేట మండలం కోయ రంగాపురం గ్రామంలో బుధవారం అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, కమ్యూనిస్టు ఉద్యమం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన వైనం గురించి ఆయన ప్రస్తావించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మంది ప్రాణత్యాగాలు చేశారు, వారి త్యాగాలు సంఘర్షణ, అంకితభావం, విప్లవ తేజానికి నిదర్శనం అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం సాగిన ఈ ఉద్యమంలో భగత్ సింగ్, అల్లూరి, నాగ్జల్బరి పోరాటాలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని ప్రభాకర్ వ్యాఖ్యానించారు. అమరుల బాటను అనుసరిస్తూ, సోషలిస్టు సమాజం సాధనకై ప్రజలను వర్గపోరాటాలకు సమీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు, మండల అధ్యక్షుడు బాడిస లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి ఇటుకల తయారీ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 6, మహా:** గిరిజన ఆచార సాంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా అన్ని వాతావరణలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలను చేపట్టాలని ఉద్దేశంతో మట్టి ఇటుకల తయారీతో ఇంటి నిర్మాణం పైకప్పు నిర్మాణాలకు సంబంధించి రామ్మేడ్ ఎర్త్ ఫౌండేషన్ కంప్రెషడ్ స్టెబిలైజ్డ్ ఎర్త్ బ్లాక్ (సీ ఎస్ ఈ బీ) పద్ధతిలో ఇటుకల తయారీ నిర్మాణాలకు సంబంధించి తాపీ మేస్త్రి లకు శిక్షణ ఇస్తున్న కేంద్రాన్ని రెండో రోజు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించి శిక్షణ తీరును ఇటుకల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇటుకలతో చేపట్టే నిర్మాణాల వల్ల కలిగే ప్రయోజనాలు ఉపయోగాలను శిక్షకులను అడిగి తెలుసుకున్నారు. రెండో రోజు శిక్షణలో ఇటుకల తయారీ పునాది మిషన్ లేకుండా తయారు చేసే విధానం, ఇంటి పై కప్పు నిర్మాణం అంటే అంశాల పైన శిక్షణ ఇచ్చారు. ప్రధానంగా కొండ ప్రాంతంలో నివసించి గిరిజన ఆదివాసీలకు ఈ నిర్మాణాలు అనుకూల మైనవని అన్ని వాతావరణంలో గాలి వెలుతురు ధారాళంగా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయని తెలిపారు. పరుగు రాష్ట్రాలైన కర్ణాటక ఛత్తీస్గడ్ మహారాష్ట్ర ఇప్పటికే నిర్మాణాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో సైతం వీటిని అమలు చేయాలని ఉద్దేశంతో ఇక్కడ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన తాపీ మేస్త్రీలు ఈ విధానాన్ని వారి గ్రామీణ ప్రాంతాలలో అమలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారని అధికారులు వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రంలో 66 మంది అధికారులు టెక్నికల్ సిబ్బంది, 26 మంది తాపీ మేస్త్రీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



**మధిర, నవంబర్ 6, మహా:** మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని మాటూరుపేట పిహెచ్సి వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్ పిలుపునిచ్చారు బుధవారం జడ్పీహెచ్ఎస్ మడుపల్లి లో జరిగిన "మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి" అనే అవగాహన కార్యక్రమం హెచ్ఎం తోట నరసింహా రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ పృధ్వీరాజ్ నాయక్ అతిథులుగా సిహెచ్ఓ వి వెంకటేశ్వర్లు,డాక్టర్ సుధా ఏఎన్ఎమ్ లు డి. లీల ,సిహెచ్ .సునీల ,హెచ్ ఏ. ఎస్. నాగేశ్వరరావు,ఆరోగ్య మిత్ర లంక కొండయ్య ,ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి.కళావతి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పొగాకు,గంజాయి ఇతర డ్రగ్స్ సేవించి వాటికి బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఇప్పటికే ఎన్నో కుటుంబాలు ఈ విషపదార్థాల మహమ్మారి బారినపడి చిన్నభిన్నమైనవని ప్రతి ఒక్కరు వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు వివరించారు. లంకా కొండయ్య జానపద గేయాల రూపంలో మత్తు పదార్థాలు సేవించవద్దని అందరికీ అర్థమయ్యేలా వివరించి అవగాహన కల్పించారు.

# అశ్వారావుపేట అభివృద్ధికి 1.34 కోట్లు

## ఎమ్మెల్యే జారే శంకుస్థాపనలు

### నూతన మార్చురీ భవనానికి భూమిపూజ




**అశ్వారావుపేట, నవంబర్ 06, మహా :** అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి, 1 కోటి 34 లక్షల 80 వేల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ప్రథమంగా అశ్వారావుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద 24.50 లక్షల వ్యయంతో నూతన మార్చురీ భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ప్రస్తుత భవనం శిధిలావస్థలో ఉండటం, ఆసుపత్రికి దూరంగా ఉండటం వల్ల మృతుల బంధువులకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో,ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించి ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇదేకాకుండా తన హయాంలోనే వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కూడా పూర్తి చేసి, మెరుగైన వైద్య



సేవలు అందుబాటులోకి తెస్తానని హామీ ఇచ్చారు. అనంతరం, మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధి వ్యాపారంలోకి టెక్నాలజీ

## వినియోగదారులకు నవ్వులు, చిరాకులు



**అశ్వారావుపేట, నవంబర్ 06, మహా:** నేటి కాలంలో టెక్నాలజీ ఏ రంగంలోనైనా తలపెట్టడం సాధారణమైపోయింది. చిన్న వ్యాపారాల్లోనూ ఈ ప్రభావం కనిపిస్తోంది. ఒకప్పుడు కాలినడకపై, గొంతు చించుకుని అరుస్తూ, కూరగాయలు, పండ్లు, గాజులు, సామాన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి బోలెడన్ని అమ్ముకునే చిరు వ్యాపారస్తులు ఇప్పుడు టెక్నాలజీని ఆశ్రయిస్తున్నారు. దాదాపు ప్రతి వీధిలోనూ స్పీకర్లను అమర్చిన చిన్న వాహనాలు, రికార్డు చేసిన గొంతుతో కూరగాయలు! పండ్లు! ఆకు కూరలు! అంటూ ప్రజలను ఆకర్షించేందుకు విస్తరిస్తున్నాయి. అయితే, వినియోగదారులకు ఇది కొంత చిక్కులు, చిరాకులు తెచ్చిపెడుతోంది. రికార్డు విన్న క్షణంలోనే కూరగాయల వాహనం కోసం తలుపులు తెరిచి బయటికి వస్తే, అప్పటికే ఆ వాహనం వీధి చివరికి వెళ్ళిపోతుంది. స్పీకర్ వాయిస్ విన్నాక వాళ్ళు కనిపించకపోవడంతో నవ్వుతోపాటు కొంచెం అసహనం రప్పిస్తుంది. కొందరు వినియోగదారులు ఇదెక్కడి విడ్డూరం అని చిరునవ్వులు చిందిస్తున్నారు. తమ వ్యాపారంలో కొత్త మార్గాలు అన్వేషించడం మంచి పరిణామమే కానీ, వినియోగదారులకు "అసౌకర్యం" కలగకుండా ఈ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హైజినిక్ క్యాన్సర్‌పై అవగాహన



**కారేపల్లి, నవంబర్6, మహా:** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ విజయ కుమారి అధ్యక్షతన హెల్త్ హైజినిక్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం యువరాజ్ భారత్ క్రికెటర్ ఏర్పాటు చేసిన ఆర్గనైజేషన్ నుంచి డాక్టర్ షాహనరాజ్ టీం సభ్యులు విద్యార్థులకు అవేర్నెస్ కల్పించారు. క్యాన్సర్ మహమ్మారి నుండి రక్షణ పొందుటకు ప్రతి ఒక్కరు క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని ఈ క్యాన్సర్ మహమ్మారి ద్వారా ఎంతో మంది ప్రాణాలు విడుస్తున్నారని విద్యార్థులకు అవేర్నెస్ కల్పించడం జరిగింది. ప్రిన్సిపాల్ విజయ్ కుమారి విద్యార్థులకు తెలియజేస్తూ మొదటి దశ నుంచే క్యాన్సర్ మహమ్మారి బారిన పడకుండా రక్షణ ఏర్పాటు చేసుకోవాలని క్యాన్సర్ రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంఓ సుధారాణి, రాజ్యలక్ష్మి, కవిత ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై వెంటనే స్పందించండి

## పాత నేరస్తుల కదలకపై దృష్టి పెట్టండి.. సీసీ కెమెరాల పై అవగాహన పెంచండి.. అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు

**కొనిజర్ల, నవంబర్ 6 , మహా :** ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సిబ్బంది వెంటనే స్పందించాలని అడిషనల్ డీసీపీ లా &ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. బుధవారం కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. శాంతి భద్రతలు, నేరాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని అన్నారు. ఈ సందర్భంగా సీసీటీవీ కెమెరాల పనితీరు, పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్‌ల ప్రతిస్పందన సమయం, డి సి షీట్, సస్పెక్ట్ షీట్‌లు, ఆస్తి నేరాలలో అనుమానిత వ్యక్తుల వేలిముద్రలు , డేటా, ఎన్ బి డబ్ల్యు అమలు, సి సి పిటిషన్‌లు పెండింగ్ అంశాలను పరిశీలించారు. 5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్లలో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా వుంచాలని అదేవిధంగా అవసరమైన రికార్డులు, వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షితమైన ,ఆరోగ్యవంత మైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొవాలన్నారు. స్టేషన్ స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ



పోలిసింగ్ లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను స్థానికులు వివరించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

# ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం ఏర్పాటు



**చింతకాని,నవంబర్ 6, మహా :** మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల వివిధ రకముల శారీరక వైకల్యములు, పాక్షిక పక్షవాతం (సెరిబ్రల్ పాల్సి) వంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు లచ్చగూడెం హై స్కూల్ ఆవరణలో ఉన్న దివ్యాంగ బాల,బాలికల భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. దీనికి గాను మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి శారీరక వైకల్యములతో బాధపడుతున్నబాలబాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ జి వసంత, అంగన్వాడి టీచర్ గూని రమాదేవి భవితా కేంద్రం నిర్వాహకులు కేఎస్ కృష్ణారావు ఐఆర్పి, భూక్యాదస్లి ఐఆర్పి , భవిత కేంద్రంకేర్ గివింగ్ వాలంటీర్ ఏ .లలిత కుమారి పాల్గొన్నారు.

# గనులలో పేలుడు పదార్ధాల వినియోగంపై అవగాహన








**మణుగూరు, నవంబర్ 6, మహా :** మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు బుధవారం నాడు గనులలో అనుమతించబడిన పేలుడు పదార్థాల వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉమేష్ ఏం సావర్కర్ , డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ సౌత్ సెంట్రల్ జోన్ సనత్ కుమార్, డిడిఎంఎస్ కమలేష్ కుమార్ వర్మ ఆధ్వర్యంలో దుర్గం రామచందర్, జనరల్ మేనేజర్ అధ్యక్షతన అధికారులకు, సుపర్వైజర్లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశిష్ట అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బొగ్గు గనులలో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోయిన ఉద్యోగులకు 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే అందరితో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ ఏం సావర్కర్ మాట్లాడుతూ... అనుమతించబడిన పేలుడు పదార్థాలు మరియు డిటోనేటర్ల నాణ్యత, భద్రత పని తీరు లక్షణాలకు అనుకూలంగా ఉన్నట్లు నిర్ధారించుకున్న తరువాతనే పేలుడు పదార్థాలను ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు. బ్లాస్టింగ్ సమయంలో రక్షణ సూత్రాలు పాటిస్తూ ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లాస్టింగ్ విధులు నిర్వహించు ఉద్యోగులు సిస్టమాటిక్ ఆపరేషన్ ప్రొసీజర్ తప్పకుండా పాటించవలసినదిగా కోరారు. బ్లాస్టింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు సరియైన శిక్షణ ఇవ్వవలసినదిగా సూచించారు. అనంతరం ఏరియా జిఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. సింగరేణి నందు డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ వారిచే ఆమోదించబడిన పేలుడు పదార్థాలు, డిటోనేటర్లను బొగ్గు బ్లాస్టింగ్ చేయడం కొరకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. తద్వారా మణుగూరు ఏరియా లో ప్రమాదము లను పూర్తిగా నివారించడం తరుగుతుంది. యాజమాన్యము అన్ని రకాల రక్షణ చర్యలు తీసుకున్నప్పటికీ వ్యక్తిగతంగా గాని, భౌగోళికంగా గాని, ఏదైనా ప్రమాదం జరిగే సూచనలు ఉంటే దానిని ముందుగానే పసిగట్టి అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత క్షేత్రస్థాయిలో పనిచేసే వర్క్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్ల పై ఎంతో బాధ్యత ఉంటుంది కాబట్టి వారు పని ప్రదేశాలలో పనిచేసే కార్మికులకు ఎప్పటికప్పుడు రక్షణ పాటించవలసిన ఆవశ్యకత పై తగు సూచనలు చేస్తూ ఉండాలని ఆయన సూచించారు. అనంతరం ఏఐటీయూసీ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ మాట్లాడుతూ ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు కార్మికుల రక్షణ, సంక్షేమం, ఆరోగ్యం పట్ల ఏరియాలో అనేక కార్యక్రమాలు కొనసాగుతూ ఉండటం సంతోషకరమన్నారు. యూనియన్ ప్రతినిధుల మైన మా సూచనలను పరిగణలోకి తీసుకొని సత్వర పరిష్కారాలు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ చర్యలు చెబదుతున్నారు. కాబట్టి మణుగూరు ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణ మరియు పారిశ్రామిక ప్రశాంతతతో తన ప్రత్యేకతను చాటుకోవడం ఎంతో సంతోషదాయకం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్, జీఎం సేఫ్టీ కార్పొరేట్, కేజీ తివారి జీఎం సేఫ్టీ కొత్తగూడెం రీజియన్, ఎస్ ఓ టు జి ఎం శ్రీ డి శ్యాం సుందర్, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, (సివిల్) డి. వెంకటేశ్వర్లు, ఏజెంట్ కే పి యు జి వీరభద్ర రావు, పిఓ - పికేఓసి, టి. లక్ష్మీ పతి గౌడ్, పిఓ ఎంఎన్జిఓసి శ్రీనివాసాచారి, ఏరియా రక్షణ అధికారి రామారావు, డీజీఎం (పర్సనల్) ఎస్ రమేష్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్, అన్ని గనుల మేనేజర్లు, సేఫ్టీ అధికారులు తదితర ఉన్నత అధికారులు, అధికారులు, సుపర్వైజర్లు, ఆఫ్ లోడింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అలైన్‌మెంట్ పేరుతో
# మా ప్లాట్లు తొలగించొద్దు

**కరెంటు, నీరు, రోడ్ల వంటి మౌలిక సదుపాయాలు కల్పించండి**

**రఘునాథపాలెం సర్వే నెంబర్ 218 ప్లాట్ బాధితులు**





**రఘునాథపాలెం నవంబర్ 6 , మహా :** అలైన్మెంట్ పేరుతో మా ప్లాట్లు తొలగించవద్దంటూ రఘునాథపాలెం వాసులు ఆందోళనకు దిగారు. గతంలో అనేక పర్యాయాలుగా నిరసనలు చేసిన అధికారుల తీరు మారడం లేదంటూ బాతులు బుధవారం ఆందోళన చేశారు. గతంలో రఘునాథపాలెం సర్వే నెంబర్ 218 లో 725 మంది నిరుపేదలకు ఆనాటి ప్రభుత్వం కేటాయించడం జరిగింది. రహదారిని నిర్మాణ నిమిత్తం అధికారులు గతంలో సర్వే చేసినప్పుడు ఇక్కడ ఉన్న ప్లాట్లకు ఎటువంటి ఇబ్బందులేదని స్పష్టం చేసి ఇప్పుడు మరల ప్లాట్ల గుండా రహదారి కోసం సర్వే చేయడానికి స్థానికులు తప్పుపట్టారు. ఒకప్పుడు ప్లాట్స్ లేవు అని అన్న ఎమ్మార్వో గత శనివారం నుండి హుటా హుటిగా వచ్చి 60 మందికి సర్వే ని చేశారు . ఆ తర్వాత రెండు రోజుల క్రితం 150 ప్లాట్స్ కి సర్వే చేసి రోడ్ కింద పోతున్నాయని తేల్చి చెప్పారు . బుధవారం నాడు రెవెన్యూ అధికారులు సర్వేకు రావడంతో బాధితులు సర్వే అధికారులను అడ్డగించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అలైన్ మెంట్ పేరుతో మా ప్లాట్లు తొలగించొద్దు అని ఆందోళన వ్యక్తం చేశారు . తమకు కేటాయించిన ప్లాట్లను కోల్పోవాల్సి వస్తోందని , అట్టి అలైన్ మెంట్ ను తక్షణమే నిలుపుదల చేయాలని ...లేని ఎడల చావే మాకు శరణ్యమని గోడు వెళ్లబుచ్చారు . అలైన్ మెంట్ లో ఎన్ని ప్లాట్లు కోల్పోతున్నామనే స్పష్టతను అధికారులు ఇవ్వకపోవడంపై చాలా బాధాకరమని . జాతీయ రహదారుల అధికారులు మాకు సమాధానం చెప్పకుండా , మా ప్లాట్లను తొలగిస్తే సహించేది లేదని ఆవేదన వ్యక్తం చేశారు . అసలు ఇక్కడ తమకు ప్లాట్లు లేవని చెప్పిన అధికారులు సర్వే కి ఎలా వచ్చారని ప్రశ్నించారు . ఈ కార్యక్రమం లో కుక్కల కృష్ణ , కోనేటి నారాయణ , చెరుకుపల్లి రామయ్య , మోదుగు రాజ్యం , రచ్చ నాగరాజు , నాగులు మీరా , హరి కృష్ణ , కారుమంచి ప్రసాద్ , ముత్తేష్ , జలా శ్రీను , ఇమామ్ సాహెబ్ , వంగ సతీష్, కుక్కల ఉదయ్ కుమార్ , దశరద్ రామ్ , విజయకుమారి , రమాదేవి , సుబ్రహ్మణ్యం , పాషా , శ్రీదేవి , చముండే శ్వరి , రమణ , గోపమ్మ , లక్ష్మి , మెహరున్నిసా బేగం , జుబేదా , తైసేన్ , స్వరూప , తేజు , కళ్యాణి , విద్య తదితరులు పాల్గొన్నారు

# ప్రగతి ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర సర్వే

**ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం, నవంబర్ 6: మహా:** ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని 53వ డివిజన్ ద్వారకానగర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర సర్వే కోసం జిల్లాలో 2011 జనాభా ప్రకారం ముందస్తుగా ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేషన్ బ్లాక్ చొప్పున మొత్తం 3300 పైగా ఎన్యుమరేషన్ బ్లాకులు కేటాయించుకున్నామని, మొదటి రెండు రోజులు హౌస్ లిస్టింగ్ చేసి ఇండ్ల జాబితా ఫైనల్ చేస్తామని, అవసరమైతే అదనపు ఎన్యుమరేషన్ బ్లాక్ క్రియేట్ చేయడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ప్రజల కోసం ప్రణాళికల రూపకల్పన కోసం అంకెలు చాలా అవసరమని, ఇందు కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. హౌస్ లిస్టింగ్ పూర్తి చేసిన తరువాత స్టిక్కర్ వేయని ఇండ్లను గుర్తించి వాటికి గల కారణాలను తెలుసుకుని చర్యలు తీసుకుంటామని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రస్తుతం అందుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు గాని, భవిష్యత్తులో అమలు చేసే పథకాలకు ఎటువంటి సంబంధం లేదని, సర్వే వల్ల పథకాలు ప్రజలు కోల్పోతారని కొంతమంది అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి అపోహలను ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ఒక పూట పాఠశాలలను నడిపి మధ్యాహ్న భోజన అనంతరం సర్వేలో పాల్గొంటారని తెలిపారు. మొదటి దశలో వివరాల సేకరణ మాత్రమే ఉంటుందని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వాలంటరి ప్రక్రియ మాత్రమేనని, ప్రజలను బలవంతం చేసి సమాచారం సేకరించడం ఉండదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, కార్మిక శాఖ సహాయ కమీషనర్ కృష్ణవేణి, అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వే ప్రారంభం

**సర్వే పకడ్బందీగా చేపట్టాలి - తహసిల్దార్ కృష్ణప్రసాద్**



**అశ్వారావుపేట, నవంబర్ 06, మహా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే సందర్భంగా అశ్వారావుపేట మండలంలో సర్వే కార్యక్రమం మొదలైంది. మండల వ్యాప్తంగా ఉన్న 30 పంచాయితీలను 116 బ్లాకులుగా విభజించి, ఒక్కో బ్లాక్‌కు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించారు. మొత్తంగా 116 మంది ఎన్యుమరేటర్లు ఈ సర్వేలో భాగస్వాములయ్యారు. ప్రతి ఎన్యుమరేటర్ రోజుకు కనీసం 10 ఇళ్లను సర్వే చేయాలని, 15 రోజుల్లో 150 ఇళ్ల వివరాలు సేకరించాల్సిందిగా ప్రణాళిక రూపొందించారు. ఇంటింటి సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు, ఆర్థిక స్థితి, విద్యా, వృత్తి, ఆరోగ్య పరిస్థితి వంటి అంశాలు సేకరిస్తున్నారు. సర్వే కొనసాగుతున్న తీరును మండల తహసీల్దార్ కృష్ణప్రసాద్ ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారం ప్రభుత్వానికి భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలకు పునాదిగా నిలుస్తుందని తహసీల్దార్ కృష్ణప్రసాద్ తెలిపారు.

## మంజూరైన అభివృద్ధి పనులను
# వెంటనే గ్రౌండింగ్ చేయాలి

- **పనులలో నాణ్యతతో ఉంటేనే బిల్లుల చెల్లింపు**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు, నవంబర్ 6, మహా :** మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలనీ, అభివృద్ధి పనులలో నాణ్యతతో ఉంటేనే బిల్లుల చెల్లింపు జరుగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు. బుదవారం కలెక్టర్ తన ఛాంబర్లో ఐటిడిఏ అధికారులతో బిటి రోడ్లు, విద్య మౌలిక సదుపాయాలు, ఎన్ హెచ్ ఎం సబ్ సెంటర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, బిఎంఎఫ్ టీ గ్రాంట్లు, అభివృద్ధి పనుల పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఐటిడిఏ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు, ఎన్ని గ్రౌండింగ్ అయినవి, పెండింగ్ ఎన్ని ఉన్నవి వాటికి గల కారణాలను తెలుసుకున్నారు. మంజూరైన రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలు లోపించకూడ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎం బి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతతో లోపం ఉంటే బిల్లులలో కోతలు విధిస్తామని అన్నారు. పనులు నిర్దిష్ట గడువులోగా జరిగేలా ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రౌండింగ్ కానీ పనులను టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 30 తేదీ లోపు పనులను ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రమ్, ఎస్ ఓ రాజ్ కుమార్, డిఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం




**షీ టీం సిఐబి సత్యనారయణ**

**ఖమ్మం క్రైమ్ , నవంబర్ 6 , మహా :** మహిళల రక్షణనే ప్రధాన దయంగా ధ్యేయంగా షీ టీమ్స్ పనిచేస్తాయని షీ టీం సీఐ సత్యనారాయణ అన్నారు. బుధవారం సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్, కోదాడ క్రాస్ రోడ్ విద్యార్థినులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటే షి టీమ్స్ కి సమాచారమివ్వలని తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712659222ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సపాల్, షి టీం సభ్యులు చక్రధర్ రాజు, కిరణ్, 250 విద్యార్థినిలు హాజరైనారు

## వేగంగా జర్నలిస్టుల
# ఇళ్ల స్థలాల పక్రియ

**స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటి,**
**మూడు జర్నలిస్టు సంఘాల ఉమ్మడి సమావేశం తీర్మాణం**



**ఖమ్మం, నవంబర్ 6, మహా:** ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు దక్కే పక్రియను మరింత వేగవంతం చేయాలని బుధవారం ఖమ్మం నగరంలో జెడ్పి అతిధిగ్రహంలోజరిగిన స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటీ ,రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ల సంయుక్త సమావేశం నిర్ణయించింది .జర్నలిస్ట్ సోసైటీ చైర్మన్ కనకం సైదులు అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు పల్లా కోండల్ రావు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా సోసైటీ ద్వారా వీలైనంత తొందరగా అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వం ఇవ్వడం గురించి,ప్రభుత్వం కేటాయించిన స్థలాన్నికి నగదు జమ అంశంపై చర్చించారు.వీలైనంత త్వరగా అర్హులైన వారికి సభ్యత్వాలను చెల్లించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది సొసైటి పాలకవర్గం,మూడు జర్నలిస్టు సంఘాలు ఉమ్మడి గా ,ఐక్యంగా కలిసి పనిచేసి జర్నలిస్టుల అకాంక్షను వీలైనంత తొందరగా నేరవేర్చేందుకు క్రీయాశీలంగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్బంగా పలువురు డైరెక్టర్లు మాట్లాడ్తూ జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు అందడమే లక్ష్యంగా మూడు యూనియన్లు సోసైటీకి వెన్నుదన్నుగా నిలబడటం అభినందనీయమని పేర్కొన్నారు ,మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు సొసైటి వెనక నిలబడటం సొసైటికి కొండంత బలాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.

## టి.టిడిపికి పూర్వ వైభవం దిశగా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం**

**బోనకల్,నవంబర్ 6, మహా:** ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వం నమోదు చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలన ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ తో పాటు మరణించిన వారికి తక్షణసాయంగా పదివేల రూపాయలు పార్టీ ప్రకటించినట్టు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రధాన ప్రతిపక్షంగా టిడిపి ఉండబోతుందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జిల్లా నాయకులు భాగం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం సభ్యత్వ నమోదులో ముందంజలో ఉండాలని గ్రామస్థాయి నుంచి సభ్యత్వ నమోదుకు ప్రణాళిక రూపొందించి దానికనుగుణంగా పనిచేయాలని అన్నారు. జిల్లా కన్వీనర్ గా రెండోసారి ఎన్నికైన రామనాథం ను బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శుభ సూచకంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మైనేని రవికుమార్, తూము పురుషోత్తం, రావూరి మంగయ్య, బంధం హుస్సేన్, మామిళ్ళ నరసింహారావు, మండేపూడి గోర్కే, పారా వెంకటేశ్వరరావు ఎస్.కె ఖాసిం మండెపూడి మోహన్ రావు, బొగ్గవరపు రామచంద్రయ్య, పులగం హనుమంతరావు, కంచేటి వెంకటేశ్వర్లు, ఏనుగు శంకర్రావు ఏనుగు రంగా, బంధం అనిల్, సాదినేని సీతారామ కృష్ణ,బంధం అనిల్, కొమ్మినేని సైదయ్య,తూటి పల్లి శ్రీను,చిత్రాల వెంకటేశ్వర్లు,రాచబంటి నవీన్,చావ హనుమంతరావు,తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎస్ఐ మేడాప్రసాద్.. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు**

**మణుగూరు, నవంబర్ 6, మహా :** ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎస్ఐ మేడా ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై లారీ యజమానులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ ఆన్ లైన్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో రోజు రోజుకు సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయన్నారు. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాలతో ప్రజలను బూరడీ కొట్టిస్తున్నారని , ఇటువంటి ప్రచారాల పట్ల అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని సూచించారు. కొన్ని గంటల్లో, ఒక్క రోజులోనే, వారం రోజుల్లోనే రెట్టింపు నగదు ఇస్తామంటూ ఆన్ లైన్ ట్రేడింగ్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ ఎరవేస్తూ సైబర్ మోసగాళ్లు కుచ్చుటోపి పెడుతున్నారని తెలిపారు. అలాంటి సైబర్ మోసగాళ్లు విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, మధ్య తరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో నమ్మిస్తూ మోసం చేస్తున్నారన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోవద్దని సూచించారు. అపరిచిత నెంబర్ల నుంచి ఫేస్బుక్ వాట్సప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కు స్పందించవద్దని తెలిపారు. లాటరీ ఆఫర్ లంటూ వచ్చే మెసేజ్లను నమ్మొద్దనీ పలు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ రంజిత్, పోలీస్ సిబ్బంది, లారీ యజమానులు పాల్గొన్నారు.



# అపరిచితుల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## ఆన్లైన్ మెసేజ్‌ల పట్ల జాగ్రత్త వహించండి

### పిన్ నెంబర్లు ఓటీపీలు ఎవరికి చెప్పొద్దు.. సైబర్ క్రైమ్ ఏసిపి ఫణిందర్




**ఖమ్మం క్రైమ్ నవంబర్ 6 , మహా:** అపరిచితుల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్ అన్నారు.బుధవారం సైబర్ నేరాలపై సీనియర్ సిటిజన్స్ కు అవగాహన కల్పించేందుకు నగరంలోని రిటైర్డ్ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..పెట్టుబడులుఅధిక లాభాల ముసుగులో సైబర్ కేటుగాళ్లు వేసే వలలో పడి మోసపోవద్దని అన్నారు. ఆన్‌లైన్ సందేశాలను అంగీకరించే ముందు బాగా ఆలోచించాలని, స్నేహితులమని నటిస్తూ మోసగాళ్ళు మీ పై వల వేస్తారని అన్నారు. ఇటీవల నకిలీ యు ఆర్ ఎల్, డిజిటల్ అరెస్ట్,ఆన్‌లైన్ ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్, కొరియర్ స్కామ్ , పేరిట పలు సందర్భాలలో వృద్ధులు మోసపోయినట్లు పలువురు సైబర్‌క్రైమ్ పోలీసు స్టేషన్లలో చేస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలని సైబర్ క్రైమ్ మోసాలు గురించి వివరించారు. ముఖ్యంగా అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు, అప్లికేషన్స్, మెసేజ్ లను నమ్మకూడదని తెలిపారు. ఈ తరహా సైబర్ మోసానికి గురైతే (సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ ) వెంటనే 1930కి కాల్ చేయడం , సైబర్ క్రైమ్ డాట్ కం ఇన్ లో రిపోర్ట్ చేయాలని పెర్కొన్నారు. పార్ట్ టైమ్ జాబ్స్ పేరుతో టాస్క్‌లు పూర్తి చేస్తే డబ్బులు ఇస్తామంటూ నమ్మబలుకుతారని, ఈ విధానంలో తొలుత కొంత మొత్తాన్ని పెట్టి, ఏదైనా టాస్క్ చేయమని చెబుతారని అన్నారు. అది కూడా వీడియోకు లైక్ చేయడం లేదా వాట్సప్, ఇన్‌స్టాలో ఏదైనా అకౌంట్‌ను ఫాలో చేయడం లాంటి సింపుల్ టాస్క్‌లు ఉంటాయి.

దీంతో ప్రజలు దీనికి త్వరగా ఆకర్షితులవుతున్నారని తెలిపారు. మొదటి డబ్బులు ఇచ్చినట్లే ఇచ్చి, భారీగా పెట్టుబడి పెట్టిస్తారని, తీరా చివరికి మోసం చేస్తారని అన్నారు. కాబట్టి ఇలాంటి పార్ట్ టైమ్ జాబ్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు ట్రేడింగ్ ద్వారా ఆర్థిక లాభాలు పొందవచ్చని వెబ్‌సైట్, అప్లికేషన్స్ ద్వారా సైబర్ నేరగాళ్లు బాధితులకు మెసేజ్ చేస్తారు. ముందుగా నిందితులు బాధితుడి ఖాతాలో సొమ్ము జమచేసి పెట్టుబడి పెట్టాలని సూచిస్తారు. తద్వారా లాభాలు వచ్చేలా చేస్తారు. ఇది నమ్మిన బాధితులు సొంత డబ్బులను భారీగా పెట్టుబడి పెట్టి. వాటి లాభాలు విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నిస్తే.. లాభం ఎంత వచ్చిందో అంత మొత్తం ఇన్వెస్ట్ చేయాలని నేరగాళ్లు సూచిస్తూ మోసం చేస్తున్నారని, ఇలాంటి లింకులు, మెసేజ్ లకు స్పందించి మోసపోవద్దని సూచించారు. ఎట్టి పరిస్థితులలో అపరిచిత ఫోన్ కాల్స్ మన సమాచారం పిన్ నెంబర్లు ఓటీపీ లు చెప్పరాదని, సోషల్ మీడియా వాడే వారు స్ట్రాంగ్ పాస్ వర్డ్ పెట్టుకోవాలి ప్రొఫైల్ లాక్, తదితర విషయం లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# నాటు కోళ్ల పెంపకాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 6, మహా:** సుజాతనగర్ మండలం రాఘవపురం గ్రామంలో రైతు ఆకుల కృష్ణయ్య ఒకటిన్నర ఎకరాల్లో మామిడి తోట తో పాటు చేపడుతున్న నాటు కోళ్ల పెంపకాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాటు కోళ్ల పెంపకానికి రైతు నిర్మించిన షెడ్డు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది, కోళ్ల పెంపకంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, వాటి ద్వారా వచ్చే ఆదాయం తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. కోతులు మరియు పిల్లులు రాకుండా రైతు ఏర్పాటు చేసిన సోలార్ ఫెన్సింగ్ ను, కోడిగుడ్ల పొదుగు చేసే యంత్రాన్ని పరిశీలించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం ఒక పంటపై ఆధారపడకుండా మామిడి తోటలో అంతర పంటగా జామ, బొప్పాయి, నాటు కోళ్ల పెంపకం చేపట్టిన రైతు ఆకుల కృష్ణయ్యను అభినందించారు. దీనితోపాటు తేనెటీగల పెంపకం, నీటి కుంట ద్వారా చేపల పెంపకం చేపట్టాలని సూచించారు. మహిళా సమాఖ్య సంఘాలు వీరిని ఆదర్శంగా తీసుకొని నాటు కోళ్ల పెంపకం, బాతుల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం చేపట్టాలన్నారు. అనంతరం ఆకుల రామకృష్ణ అనే రైతు నాలుగు ఎకరాల పత్తి చేను లో అంతర పంటగా వేసిన మునగ, ఆకుకూరలు ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ రైతులకు మునగ సాగువలన వచ్చే లాభాలను గురించి వివరించారు. మునగాకు పౌడర్ ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చని రైతులకు తెలిపారు. కేవలం ఒకే పంట పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగు చేపట్టవచ్చున్నారు. మహిళా సమైక్యల ద్వారా రైతు కు అనుకూల ధర చెల్లించి మునగాకు సేకరించి మునగాకు పౌడర్ అమ్మడం ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. రాఘవపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ బాటిల్ల తో తయారుచేసిన ఆకృతులను చూసి పంచాయతీ సిబ్బందిని అభినందించారు. అనంతరం సుజాతనగర్ గ్రామంలో మల్లెల వెంకట రామ ప్రసాద్ అనే రైతు నాలుగు ఎకరాల్లో సాగు చేస్తున్న నిమ్మ, ఆపిల్, అవకాడో, బాదం, జామ, ద్రాక్ష, కొబ్బరి, తదితర మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు మల్లెల వెంకట రామ ప్రసాద్ చేసే సాగు శిక్షణ కేంద్రంల ఉందని అభినందించారు. దీనితోపాటు ఔషధ మొక్కల పెంపకం, తేనెటీగల పెంపకం చేపట్టాలని రైతుకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన, మహిళా సమాఖ్య సభ్యులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# నైనీ టీ కేఫ్ ప్రారంభించిన దయాకర్ రెడ్డి



**ముదిగొండ, నవంబర్ 6, మహా:** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని కోదాడ,సూర్యాపేట క్రాస్ రోడ్ లో రమేష్ దాబా ఎదురుగా నైని టీ కేఫ్ మూడవ బ్రాంచ్ ను తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం టీ కేఫ్ నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించి బొకే అందజేశారు.. ఈ సందర్భంగా టీ కేఫ్ నిర్వాహకులు బంధం రాంబాబు గౌడ్,డెక్కల కిషోర్,రాయపాటి నాగరాజు మాట్లాడుతూ అన్ని రకాల స్పెషల్ చాయ్ లు అందుబాటులో ఉంటాయని మన రోగనిరోధక వ్యవస్థను పెంచడానికి మరియు మద్దతు ఇవ్వడానికి దాని సామర్థ్యం మరియు గ్రీన్ టీ వంటి కొన్ని టీలలో యాంటీఆక్సిడెంట్లు మరియు కాటెచిన్లు అధికంగా ఉంటాయని ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో ప్రసిద్ధి చెందాయని టీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల హానికరమైన టాక్సిన్లను నిర్విషీకరణ చేయడంతో పాటు శరీరం ఫిట్గా మరియు యాక్టివ్గా ఉంటుందని ప్రస్తుతం స్టూడెంట్లకు,యువతకు స్పెషల్ డిస్కౌంట్ తో ఛాయ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్, మధిర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గడ్డం అంజయ్య గౌడ్, జిల్లా నాయకులు అజ్మీర అశోక్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, ఎటుకూరి సుధాకర్, కందుకూరి వెంకట నారాయణ, వెంకట నారాయణ, మెండే వెంకటేష్ యాదవ్,గురు నారాయణ, బానోత్ సాయి, గుగులోత్ శ్యామ్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**అశ్వరావుపేట, నవంబర్ 6, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నాచారం, గుండుగులపల్లి, దమ్మపేట గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ధాన్యం రవాణా విషయంలో లారీల కొరత లేకుండా చూడాలని, ధాన్యం ఎక్కువగా వచ్చే సెంటర్లో ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు చేపట్టాలని సూచించారు. అనంతరం దమ్మపేట మండలం అల్లపల్లి గ్రామంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు రెవెన్యూ, వ్యవసాయ అధికారుల సమన్వయంతో రాష్ట్ర సరిహద్దుల ద్వారా వరి ధాన్యం అక్రమ రవాణా కాకుండా పటిష్టమైన బందోబస్తు చేపట్టాలని, విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీఎం సివిల్ సప్లై బాబు, డిసిఓ ఖుర్షీద్, దమ్మపేట తాసిల్దార్ నవీన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలి : ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 6, మహా:** కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఆయన ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సహకారంతో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ నందు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసిజీ, గైనకాలజీ, బీపి, షుగర్, దంత సమస్యలు, కళ్ళ పరీక్షలు, ఆర్థోపెడిక్,యురాలాజీ, ఫిజియోతెరపి, గుండె సంభంధిత పరీక్షలు, రక్త పరీక్షలు చేసే విధంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో భర్తీ అయినప్పుడు కఠినమైన శిక్షణతో, పూర్తి శారీరక సామర్థ్యంతో, ఆరోగ్యంగా శిక్షణా కేంద్రాల నుండి ప్రజలకు సేవలు అందించడానికి బయటకు రావడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత విధులలో చేరినప్పటి నుండి నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు,ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది అన్నారు. చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని,అందుమూలంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అన్నారు. అందుకే జిల్లాలో పనిచేసే పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సబ్ డివిజన్ల వారీగా పోలీసు అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని సూచించారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తో పాటు సబ్ డివిజన్లోని పోలీస్ అధికారులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, పట్టణంలోని ప్రముఖ వైద్యులయిన నాగరాజు, కృష్ణ ప్రసాద్, రంగారావు, రాజశేఖర్, ప్రవీణ్, సీఐలు వెంకటేశ్వర్లు కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఇంద్రశేనారెడ్డి, ఆర్ఐలు సుధాకర్, కృష్ణారావు, నరసింహారావు, లాల్ బాబు ఇతర పోలీసులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డెయిరీలో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు

## పాల ఉత్పత్తిని పెంచేలా 250 పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు

- మధిర నియోజకవర్గ అన్ని మండల కేంద్రాల్లో బి.ఎం.సి. యూనిట్ ఏర్పాటు
- మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు
- మహిళా శక్తి యూనిట్లు లాభసాటిగా నడిచేలా అవసరమైన సహకారం అందజేయాలి
- ఇందిరా డెయిరీ నిర్వహణ, పాల సేకరణ కేంద్రాలు, తదితర అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్






**ఖమ్మం , నవంబర్ 6:మహా :** మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న ఇందిరా మహిళా డెయిరీలో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణ, పాల సేకరణ కేంద్రాల ఏర్పాటు, క్రొత్త యూనిట్ల ఏర్పాటు, మహిళా సంఘాల గ్రేడింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీలో కల్పించాల్సిన మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలని అన్నారు. మండలంలో ఏ గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలో ముందుగా నిర్థారించాలని, పాల ఉత్పత్తి అధికంగా ఉంటూ, అందుబాటులో ప్రభుత్వ భూమి ఉన్న గ్రామాలలో ముందుగా పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాల సేకరణ కేంద్రాలకు అవసరమైన కియాస్కులు ఏపిఎం ల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఇక్కడ అవసరమైన మిల్క్ గ్రేడర్, సెగ్రిగేటర్, క్యాన్ లు, రిఫ్రాక్టోమీటర్ మొదలగు పరికరాలను ఏపిఎం సేకరించి పాల సేకరణ కేంద్రంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పాల సేకరణ కేంద్రాల నుంచి మండల కేంద్రంలోని బి.ఎం.సి. పాయింట్ వద్దకు పాలు తరలించే రూట్స్, వాహనాల క్రమబద్ధీకరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. మధిర అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఏర్పాటు చేయు బి.ఎం.సి. పాయింట్ లకు గ్రామాల నుంచి ఇక్కడికి పాలు తరలించేలా రూట్ ర్యాషనలైజేషన్ చేయాలని అన్నారు. నియోజకవర్గ మండల కేంద్రాల్లో ఎర్రుపాలెం మాదిరి బి.ఎం.సి. యూనిట్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్ మిల్క్ చిల్లింగ్ కేంద్రాల ద్వారా 5000 లీటర్ల పాల చిల్లింగ్, స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రతి బి.ఎం.సి. కేంద్రం యూనిట్ కంటేనర్ తో సహా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

నియోజకవర్గ మండలాల్లో బి.ఎం.సి. యూనిట్ ఏర్పాటుకు స్థలాల గుర్తింపు పూర్తయిందని, ముందుగా ప్రహరీ గోడ, గేట్ నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని, ఈ పనులు వెంటనే ప్రారంభం అయ్యేలా చూడాలని అన్నారు. కాంపౌండ్ వాల్ అనంతరం కంటేనర్ మాడల్ లో బి.ఎం.సి. కేంద్రాల ఏర్పాటుకు టేండర్ ఆహ్వానించాలని కలెక్టర్ తెలిపారు.

బి.ఎం.సి. కేంద్రాల నిర్వహణకు అవసరమైన విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందిస్తే నిధులు మంజూరు చేస్తామని, 4 మండలాలలో ఎర్రుపాలెం మాదిరిగానే విద్యుత్ సరఫరా పనులు చేపట్టాలని కలెక్టర్ ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

రాబోయే సమావేశం నాటికి బి.ఎం.సి. యూనిట్ ఏర్పాటుకు గుర్తించిన భూములలో కాంపౌండ్ వాల్, గేట్ నిర్మాణం, బి.ఎం.సి. యూనిట్ టెండర్ ప్రక్రియ, విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాల ఉత్పత్తి పెంచేందుకు డిసెంబర్ నెలలోపు 500గేదెలు కొనుగోలు చేసి 250 యూనిట్లు గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు.

పాల ఉత్పత్తి చేసే పాడి కుటుంబాలను గుర్తించి మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా వారీగా పాడి పశువుల యూనిట్ గ్రౌండ్ చేయాలని, మండలానికి 50 యూనిట్లు డిసెంబర్ నాటికి గ్రౌండింగ్ కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రస్తుతం తక్కువ పశువులు ఉన్న కుటుంబాలను గుర్తించి వారికి రెండు గేదెల చొప్పున పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

నవంబర్ 15 నాటికి పాడి పశువులు పంపిణీ చేసేందుకు అర్హులను గుర్తించి వారి జాబితా అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల యూనిట్ల సంబంధిత లబ్ధిదారుల కులాల కార్పొరేషన్ (ఎస్సి,బీసి, ఎస్టీ) కార్పొరేషన్ ద్వారా గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు.

పాడి పశువుల యూనిట్ గ్రౌండింగ్ చేశాక పాలు ఎక్కడైనా అమ్ముకునే అవకాశం ఉందని, మన దగ్గర పాలు పోసే పాడి రైతులకు అందుబాటులో ఉన్న రివాల్వింగ్ ఫండ్ నుంచి 48 గంటల వ్యవధి లోగా చెల్లింపు చేస్తున్నామని అన్నారు.

జిల్లాలో కనీసం 90 శాతం స్వశక్తి మహిళా సంఘాలకు ఏ+బి గ్రేడింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముదిగొండ మండలంలో విఓఏ ల ఏ+ బి గ్రేడింగ్ పెరిగిందని, ఇదే పనితీరు కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలంలో విఓఏ ల ఏ+ బి గ్రేడింగ్ తగ్గడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. తల్లాడ మండల పరిధిలో విఓఏ సమావేశాలు రెగ్యులర్గా ఎందుకు జరగడం లేదు కారణాలు తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

మహిళా శక్తి కార్యక్రమ అమలు కోసం నిరంతరం స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. రాబోయే రెండు నెలల తర్వాత నిర్వహించే సమావేశంలో సైతం పని తీరు మెరుగు కానీ పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని , పనిచేయడం ఇష్టం లేని పక్షంలో ఖమ్మం జిల్లా వదిలి ఇతర జిల్లాలకు బదిలీ చేసుకుని వెళ్లిపోవాలని కలెక్టర్ సూచించారు.

కూసుమంచి మండలంలో 300 పైగా గ్రూపులకు గ్రేడింగ్ జరగక పోవడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. మహిళా సంఘాల గ్రూపులకు గ్రేడింగ్ వచ్చే విధంగా తీసుకోవాల్సిన చర్యలు గురించి ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

ముదిగొండ, వైరా, రఘునాధపాలెం, మొదలగు మండలాలలో గ్రేడింగ్ పెరిగిందని సంబంధిత అధికారులను కలెక్టర్ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ భవిష్యత్తులో మరింత పెరిగేలా పని చేయాలని సూచించారు. మహిళా సంఘాల సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహిస్తూ వారి జీవనోపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేయాలని అన్నారు.

మహిళా శక్తి కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభసాటిగా నడిచేలా ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు అందించాలని అన్నారు. మహిళా శక్తి యూనిట్లలో బాగా నడవని వివరాలను సీసీ ల ద్వారా సేకరించి వాటిని పరిశీలిస్తూ ఎందుకు నడవడం లేదు పరిశీలించి వాటి పని తీరు మెరుగయ్యేలా చూడాలని అన్నారు.

మధిర, చింతకాని మండలాలు మహిళా శక్తియూనిట్ గ్రౌండింగ్ బాగా చేశాయని కలెక్టర్ అభినందించారు. మహిళా శక్తి యూనిట్ ల గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు, ఎటువంటి యూనిట్ల గ్రౌండింగ్ కాలేదు కలెక్టర్ ఆరా తీశారు. సీసీలను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ , బ్యాంకర్లతో సంబంధం చేసుకుంటూ త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే సమావేశం నాటికి కనీసం 70 శాతం వరకు యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

# పోలీస్ జాగిలాలతో తనిఖీలు


- గంజాయి, మాదక ద్రవ్యాలను కనిపెట్టేందుకు తనిఖీలు
- తనిఖీలలో పాల్గొన్న టేకులపల్లి సీఐ, ఎస్సై



**టేకులపల్లి, నవంబర్ 06, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు గంజాయి, మాదకద్రవ్యాల, డ్రగ్స్ లను కనిపెట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలతో టేకులపల్లి మండలంలోని పాత గంజాయి నేరస్తుల , ఇళ్లల్లో, నిర్మానుష్య ప్రదేశాలలో టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై పోగుల సురేష్, జాగిలం హ్యాండ్లర్ వెంకటేష్ విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేస్తూ,అక్రమార్జనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకోవడానికి వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో కూడా వారిని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు.టేకులపల్లి లో మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా మా పోలీస్ శాఖ పని చేస్తుందని వారు అన్నారు. ఈ తనిఖీల్లలో టేకులపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 8వ తేదీ ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి

## సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పిలుపు



**టేకులపల్లి, నవంబర్ 06, మహా:** మండల కేంద్రంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ అధ్యక్షతన సంతు శ్రీ సేవాలాల్ గుడిలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొని ఈ సమావేశంలో వారు మాట్లాడుతు ఎమ్మార్పీ రేట్లు అధిగమించి అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న సిండికేట్, బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలినీ ఇల్లందు ఎక్సైజ్ ఎస్ఐ సెప్టెంబర్ 24 వతేదీన గురువారం ఫిర్యాదు చేసినప్పటికీ ఇల్లందుఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న సిండికేట్ వ్యవస్థ బెల్టు షాపులు యధావిధిగా నడిపిస్తున్నారు అని వారు ఆరోపించారు. కాబట్టి వారిపై ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోకపోవడం వలన సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన శుక్రవారం నాడు జరిగే ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి సేవాలాల్ సేన నాయకులు నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఇల్లందు పట్టణంతో పాటు టేకులపల్లి, గుండాల, పలు మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయాని లైసెన్స్ షాపులకు అనేక ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనాలకు తూట్లు పొడుస్తూ ధనార్జనే ధ్యేయంగా ఇల్లందు, ఇతర మండల కేంద్రాలలో ప్రత్యేక గోదములను ఏర్పాటు చేసి, వైన్ షాపుల్లో అమ్మవలసిన మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. సిండికేట్, బెల్ట్ షాపుల యాజమాన్యం కుమ్మక్కై ఒక్కొక్క క్వాటర్, బీరు బాటిల్లపై సుమారు 50 నుండి 60 రూపాయలు అదనంగా మద్యం ప్రియులపై అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.మద్యాన్ని అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన,ఆదివాసి,దళిత, కూలి, కార్మిక తదితర వర్గాల ప్రజలపై అధిక భారం పడుతుందని వారు అన్నారు.

# ఎఐటియుసిపై తప్పుడు ఆరోపణలను మానుకోవాలి




**ఇల్లందు, నవంబర్ 6, మహా:** ఎఐటియుసిపై కొన్ని సంఘాలు చేస్తున్న తప్పుడు ఆరోపణలను మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు కోరారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్మికుల అనుమతితోనే యునియన్ చందా రికవరీ చేశామని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం పిఎల్ఆర్ బోనస్ (దీపావళి) కార్మికులు యూనియన్ లకు చందా రాయడం ఆనవాయితీగా వస్తుందని, బోనస్ సాధించిన ఎఐటియుసికి కార్మికులు చేసిన సహకారాన్ని ఐఎన్టియుసి జీర్ణించుకోలేక ఉనికి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇల్లందు ఏరియా కార్మికులు అన్ని గనులు, డిపార్ట్మెంట్ లలో స్వచ్ఛందంగా సంతకాలు చేశారని, వారి అనుమతితోనే చందా రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ఎఐటియుసికి కార్మికుల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని, వాటిని ఎఐటియుసి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గుర్తింపు సంఘం హోదాలో కంపెనీ వారు చందా కటింగ్ చేసి ఇచ్చే ఆనవాయితీ ఉందని తెలియని మిడి మిడి జ్ఞానం ఉన్న ఐఎన్టియుసి నాయకులు అని ఎద్దేవా చేశారు. కంపెనీ రికవరీ చేయమని ఉన్నత స్థాయి అధికారుల నుంచి ఉత్తర్వులు జారీ చేశారని, ఆ ఉత్తర్వులు ఆలస్యంగా రావడం, కొన్ని టెక్నికల్ కారణాల వల్ల యూనియన్ చందా టెంపుల్ కోడ్ ద్వారా రికవరీ జరిగిందని పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలుసుకోలేని వారు కార్మికులను తప్పు దొవపట్టిస్తున్నారని, ఎఐటియుసి ఎప్పుడు కార్మికుల పక్షాన ఉంటుందని, వారి అభిప్రాయాలను గౌరవిస్తుందని, కార్మికులకు నష్టం జరిగే విధంగా ఎఐటియుసి ఎప్పుడు పనిచేయదని తెలిపారు. 105 ఏళ్ళుగా ఏఐటియుసి కార్మికుల గుండెల్లో స్థానం సంపాదించందని, ప్రభుత్వాలు ఉంటేనే కనబడే సంఘం ఎఐటియుసి కాదని, గెలిచిన, ఓడినా కార్మికుల సమస్యలపై స్పందిస్తూనే ఉంటుందన్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వారు నేడు కార్మిక నాయకులుగా చేలామని అవుతున్నారని దుయ్యబట్టారు. నిబద్ధత, నిర్మాణం కలిగిన నాయకులు ఎఐటియుసి నాయకులు అని అన్నారు. దీపావళి బోనస్ సందర్భంగా యూనియన్ కు చందా రాసిన ప్రతి కార్మికుడికి ధన్యవాదాలు తెలిపారు.

# ములుగు మున్సిపాలిటీ పరిధిలోకి జాకారం..?

- గ్రామసభలు నిర్వహించిన రెవెన్యూ అధికారులు
- అభిప్రాయసేకరణలో తలో అభిప్రాయం
- గతంలో మూడు గ్రామాల తీర్మాణం
- అదనంగా మరో జీపీతో ప్రతిపాదన



**ములుగు :** ములుగును మున్సిపాలిటీగా ప్రకటిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి గెజిట్ విడుదల చేసింది.. ములుగు, బండారుపల్లి, జీవంతరావుపల్లి గ్రామపంచాయతీలను కలుపుతూ మున్సిపాలిటీకి చర్యలు చేపట్టింది. అయితే ఎన్నికల కోడ్ తో మున్సిపాలిటీ ఏర్పాటు ప్రక్రియ నిలిచిపోయింది. ఎన్నికల అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గవర్నర్ ను కలిసి మున్సిపాలిటీ ఏర్పాటు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో మూడు జీపీలకు మరో గ్రామపంచాయతీని కలిపి మున్సిపాలిటీ ఏర్పాటుకు ఆలోచన చేస్తోంది. అధికార యంత్రాంగం ఇటీవల ములుగు మండల పట్టణానికి 7కిలో మీటర్ల దూరంలో ఉన్న జాకారం గ్రామాన్ని ములుగు మున్సిపాలిటీలో కలిపేందుకు గ్రామసభలను సైతం నిర్వహించింది.

**మున్సిపాలిటీలో కలిసేందుకు తీర్మాణానికి అధికారుల ప్రయత్నాలు**

మున్సిపాలిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం కావడంతో రెవెన్యూ అధికారులు ఆదిశగా చర్యలు తీసుకుంటున్నారు. జాకారంలో గ్రామసభలు నిర్వహించి స్థానికుల అభిప్రాయాలను సేకరించారు. మున్సిపాలిటీలో విలీనం అయితే గ్రామం పట్టణంగా మారి అభివృద్ధి చెందుతుందని గ్రామస్థులకు అధికారులు వివరించారు. గ్రామస్థులు తమకు స్వయం ప్రతిపత్తి పోతుందని, జాకారం గ్రామపరిదిలో అనేక సమస్యలు అలాగే పెండింగ్ ఉన్నాయని, వాటిని మొదట పరిష్కరిస్తే ఆలోచిస్తామని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తే మరికొందరు మాత్రం మున్సిపాలిటీలో కలుస్తామని సుముఖత వ్యక్తం చేశారు. జాకారం గ్రామ సమీపంలో ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణానికి సుమారు 400ల ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, అందుకోసమే జాకారం గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపేందుకు చర్యలు తీసుకుంటున్నారనే వదంతులు వినిపిస్తున్నాయి. అందుకు తాము ఒప్పుకునేది లేదని జాకారం గ్రామస్థులు స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది స్వార్థంతో కాంట్రాక్టర్ల కోసం ఈ ప్రతిపాదనలు చేశారని ఆరోపిస్తున్నారు. అయితే మున్సిపాలిటలో కలవాలని, లేనట్లయితే జాకారం పరిధి తగ్గుతుందని ఆఫీసర్లు హెచ్చరిస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. ఈవిషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతుండగా మున్సిపాలిటీలో కలువకుండా ఉండేందుకు గ్రామస్థులు ఆందోళనకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

**జాకారం భూముల విషయం తేల్చాలని గ్రామస్థుల డిమాండ్**

జాకారం గ్రామాన్ని ములుగు మున్సిపాలిటీలో కలిపేముందు తమ భూముల విషయం తేల్చాలని పట్టుబట్టినట్లు తెలుస్తోంది. జాకారం గ్రామం ఏర్పాటు అయినప్పటి నుంచి భూములకు ఎలాంటి పట్టాలు లేవని, కేవలం కొంత భూమి మాత్రమే పట్టాకు ఉందని చెబుతున్నారు. రెవెన్యూలోని భూములకు శాశ్వత పట్టాలు ఇవ్వాలనే డిమాండ్ ఏళ్ల తరబడి పెండింగ్ లోనే ఉంది. ఈ విషయాన్ని రెవెన్యూ ఆఫీసర్ల ముందు ఉంచిన జాకారం గ్రామస్థులు మొదట ఈ సమస్యను తేల్చిన తరువాతనే మున్సిపాలిటీ తీర్మాణంలో పాల్గొంటామని, అప్పటివరకు గ్రామాన్ని కలిపేది లేనిది స్పష్టం చేసినట్లు సమాచారం. కాగా గతంలో ములుగు మున్సిపాలిటీని ములుగు, బండారుపల్లి, జీవంతరావుపల్లి జీపీలతో ఏర్పాటుకు గెజిట్ ఏర్పాటు చేసి కొత్తగా ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న జాకారం గ్రామాన్ని చేర్చడంపట్ల పలువురు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. దీనికి సంబంధించి మొదట మూడు జీపీల ప్రజల అభిప్రాయాలు సేకరించాలని డిమాండ్ సైతం వినిపిస్తోంది..

**జాకారం విలీనంపై నివేధిక పంపించాం : తహశీల్దార్ విజయభాస్కర్**

ములుగు మున్సిపాలిటీలో జాకారం గ్రామపంచాయతీ విలీనం తీర్మాణంపై తహశీల్థార్ ను వివరణ కోరగా నూతనంగా ఏర్పాటు కానున్న ములుగు మున్సిపాలిటీలో బండారుపల్లి, జీవంతరావుపల్లి, గణేష్ లాల్ పల్లి గ్రామాలు విలీనానికి గతంలో అంగీకారం తెలిపాయన్నారు. నూతనంగా జాకారం గ్రామపంచాయతీని కూడా మున్సిపాలిటీలో విలీనంచేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్థార్ తెలిపారు. కాగా గ్రామస్థులు గ్రామసభలో తీర్మాణం చేశారని ప్రజల తీర్మాణ నివేధికను సిఎంఓ కు పించామని తహశీల్థార్ విజయభాస్కర్ తెలిపారు. తదుపరి కార్యాచారణ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు రూపొందిస్తామని ఆయన తెలిపారు.

# కేటీఆర్‌ను కలిసిన దిండిగల



**ఇల్లందు, నవంబర్ 6, మహా:** మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బుధవారం హైదరాబాద్ లో బిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పార్టీ నిర్మాణం, జరుగుతున్న పార్య కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర కార్యక్రమం ఎప్పుడు ప్రారంభించిన భద్రాద్రి జిల్లా నుండి తనతో పాటు వందలాదిమంది యువకులను భాగస్వామ్యం చేస్తానని రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబిజీకెఎస్ నాయకుడు ఎస్. రంగనాథ్, 11వ వార్డు కౌన్సిలర్ జెకె శ్రీనివాస్, నాయకుడు అబ్దుల్ నబి తదితరులు పాల్గొన్నారు.


# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

- అర్హులైన ప్రతి వరద బాధిత కుటుంబానికి పరిహారం అందేలా చర్యలు
- ఖమ్మం రూరల్ మండలం పెద్దతండలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, నవంబర్ 6, మహా:** ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని, దీని వల్ల పథకాలు రద్దు అవుతాయని ఎటువంటి అపోహలు వద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పెద్దతండలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన, పెద్దతండలో వరద వల్ల నష్ట పోయిన బాధితులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెద్ద తండలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబ వివరాలు సేకరించాలని ఆయన తెలిపారు. సర్వే కు సంబంధించి పక్కాగా షెడ్యూల్ రూపకల్పన చేయాలని, ఏ రోజు ఎక్కడ సర్వే చేపట్టేది ముందుగా సమాచారం ఇవ్వాలని, కావాల్సిన వివరాలు సిద్ధం చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల ప్రజలకు ఎటువంటి పథకాలు రద్దు చేయడం జరగదని, ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నామని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కోరారు. అనంతరం వరద నష్టపోయిన బాధితులు జిల్లా కలెక్టర్ ను కలిసి తమకు నష్టపరిహారం అందలేదని, పూర్తిగా నష్టపోయామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో దాదాపు 25 వేల కుటుంబాలకు వరదల వల్ల నష్టపోయిన కారణంగా పరిహారం అందించామని, పెద్దతండాలో సైతం 838 కుటుంబాలకు పరిహారం అందిందని తెలిపారు. పరిహారం అందని కుటుంబాలు దరఖాస్తు సమర్పిస్తే, తిరిగి అధికారులచే విచారించి అర్హులకు తప్పనిసరిగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్కరు పరిహారం విషయంలో ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తామని కలెక్టర్ అన్నారు. జ్యోతి అనే మహిళ తన పశువులు, మేకలు వరదల వల్ల కొట్టుకొనిపోయాయని, వాటికి పరిహారం అందలేదని తెలియజేయగా, విచారించి పరిహారం అందేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కుమార్, ఎన్యుమరేటర్ సాలెహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల విరాళం ముఖ్యమంత్రికి అందజేత



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, నవంబర్ 6, మహా:** ఇటీవల వచ్చిన వరదల కారణంగా నష్టపోయిన బాధితులకు ఆర్థిక సహకరం సమకూర్చుటకు టి.సి.సి.బి.ఈ.ఎ సభ్యులు ఇచ్చిన విరాళములను, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు , సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, కలిసి చెక్కు అందజేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో టీ ఏస్ సి ఎ బి అధ్యక్షులు రవీందర్ రావు,జిల్లా బ్యాంకుఅధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీస్‌ల ఆధ్వర్యంలో గంజాయి దహనం



**భద్రాచలం, మహా :** భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 34 కేసుల్లో పట్టుబడిన రూ.1.87 కోట్ల విలువ చేసే 750 కిలోల గంజాయిని బుధవారం ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టేంట్ కమిషనర్ గణేష్, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ జనాయ్య, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీమ్ ఉన్నీషా సమక్షంలో పోలీసులు తల్లెడ మండలం లోని ఏ డబ్ల్యు ఎస్ కన్సటింగ్ లిమిటెడ్ గోపాల్ పేట్ దహన కేంద్రంలో దాహనం చేశారు.ఖమ్మం జిల్లా డిప్యూటి కమిషనర్ జనార్థన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టుబడిన గంజాయిని దహనం చేసినట్లు అధికారులు తెలిపారు.గంజాయిని దగ్ధం చేయించిన సిబ్బందిని అధికారులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సత్తుపల్లి,నవంబర్ 6,మహా :** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో,ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది, సన్న ధాన్యానికి మద్దతు ధరగా రూ 500 రూపాయలు బోనస్ గా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు అందిస్తున్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. పేదలు,రైతులు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోని సాధ్యపడుతుందని అన్నారు. దళారులను నమ్మి అమ్మిన ధాన్యానికి,డబ్బులు రాక ఇబ్బందులు పడవద్దని,ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి వారం రోజుల్లో నేరుగా రైతు అకౌంట్ కే జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం సుబ్బారావు,ఏవో శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు,కమల్ పాషా,నరుకుళ్ళ అప్పారావు, పానేం ఈశ్వర్, వినుకొండ కృష్ణ, శీలం వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రైతులు మహిళలు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు పాడి పశువుల పంపిణీ

- విద్యార్థులు, యువత లైబ్రరీ వినియోగించుకోవాలి
- ఇందిరా మహిళా డెయిరీ చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన, లైబ్రరీని పరిశీలించిన
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.



**ఖమ్మం, నవంబర్ 6: మహా :** ఇందిరా మహిళా డైరీ ఏర్పాటులో భాగంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి పాడి పశువులను సంబంధిత కార్పొరేషన్ల ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ మహిళా డెయిరీ చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు చేసే స్థలం వెంటనే స్వాధీనంలోకి తీసుకొని ప్రహరీ గోడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముదిగొండ మండల పరిధిలో చిల్లింగ్ యూనిట్ సంబంధించి 5 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పాల సేకరణ కేంద్రానికి కనీసం 10 మంది పాడి రైతులను ట్యాగ్ చేయాలని అన్నారు. పాడి పశువులను పంపిణీ చేసేందుకు మహిళా సంఘాల సభ్యులలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాడి పశువుల అంశంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించాలని, ప్రస్తుతం ఒకటి, రెండు పశువులు ఉన్న వారికి మరో రెండు పాడి పశువులు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల పంపిణీ కోసం లబ్ధిదారులను గుర్తించిన తర్వాత వారికి సంబంధిత కార్పొరేషన్ల (ఎస్సీ, బీసీ, ఎస్టీ) ద్వారా రుణం మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ముదిగొండ మండలంలో ఉన్న గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. లైబ్రరీలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, ఎంతమంది పాఠకులు ప్రతి రోజు గ్రంథాలయానికి వస్తున్నారు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులు హాజరవుతున్నారా, వారికి స్టడీ మెటీరియల్ అందించారా మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లైబ్రరీలో పుస్తకాల రిజిస్టర్, పుస్తకాల లెండింగ్ రిజిష్టర్లను కలెక్టర్ పరిశీలించారు.

గ్రంథాలయాన్ని ప్రతి రోజు తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, దీని నిర్వహణ బాధ్యతలలో స్థానిక యువతను భాగస్వామ్యం చేయాలని, ముదిగొండలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఈ లైబ్రరీ వినియోగించుకునేలా చూడాలని, గ్రంథాలయం మరమ్మత్తుల కోసం అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిటీడబ్ల్యూఓ విజయలక్ష్మీ, ముదిగొండ మండల ఎంపీడీఓ శ్రీధర్ స్వామి, తహసీల్దార్ సునీత ఎలిజబెత్, లైబ్రేరియన్ శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలు, పోరాటాల సమ్మిళతమే సి.పి.ఐ






- అభివృద్ధిని మరచి, మతాన్ని నమ్ముకున్నబీజేపీ
- విస్తరణే లక్ష్యంగా వందేళ్ళ సంబురం
- సిపిఐ జిల్లా కౌన్సిల్లో కూనంనేని

**ఖమ్మం, నవంబర్ 6: మహా:** త్యాగాలు, పోరాటాల సమ్మిళతమే భారతకమ్యూనిస్టుపార్టీ అని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. నిర్భంధాలతో మొదలై త్యాగాలు, పోరాటాలతో ఎదిగందని తెలంగాణ వ్యాపితంగా లక్ష కుటుంబాలు కమ్యూనిస్టుపార్టీ నీడన ఉన్నాయని ఆయన అన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ సి.పి.ఐ ఖమ్మం జిల్లా కౌన్సిల్ సమావేశం బుధవారం పగడాల మల్లేష్ అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్భవన్లో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాంబశివరావు మాట్లాడుతూ సి.పి.ఐ ఆవిర్భావంలోనే అనేక నిర్భంధాలు ఎదుర్కొన్నదని, దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ కమ్యూనిస్టులు అనేక పోరాటాలు చేశారని బ్రిటీష్కు వ్యతిరేకంగా భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపు నిచ్చింది కమ్యూనిస్టులేనన్నారు. కమ్యూనిస్టులు లేకుంటే ప్రస్తుత కశ్మీర్ ల భారతదేశ నడిబొడ్డున తెలంగాణ రగులుతునే ఉండేదని సాంబశివరావు పేర్కొన్నారు. 4 వేల మంది బలిదానం తెలంగాణ స్వరూపాన్ని, జీవన శైలిని మార్చడంతోపాటు పేదల తెలెత్తుక బ్రతికేలా చేసిందన్నారు. జమిందారులు, జాగీరుదారీ వ్యవస్థలు పోయి పేదలకు భూమి దక్కిందని అదికమ్యూనిస్టుపార్టీ పోరాట ఫలితమేనన్నారు. 99 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్తానం కమ్యూనిస్టుపార్టీ కార్మికుల, కర్షకుల, మహిళలు, యువజన, విద్యార్థుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి అపూర్వవిజయాలు అందుకొని ఎందరికో బాసటగా నిలిచిందన్నారు. అనేక మంది వీరుల త్యాగాలపైన కమ్యూనిస్టుపార్టీ నిర్మతమైనదని ఇక ముందుకూడా ఆదిశగానే కమ్యూనిస్టుపార్టీ ప్రయాణం సాగుతుందన్నారు. డిశంబర్ 26 నుండి జరుగనున్న వందేళ్ళ సంబురంలో పార్టీ విస్తరణే లక్ష్యంగా కార్యచరణ రూపొందించినట్లు సాంబశివరావు తెలిపారు. మారిన రాజకీయపరిస్థితులు, పాలకుల తీరు, ఆర్థిక అంతరాలు, కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తుచేస్తున్నాయని కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు కోరుకుంటున్న నేపద్యంలో వారి అవసరాలకనుగుణంగా పార్టీని విస్తరిస్తూ బలోపేతం చేస్తామన్నారు. గ్రామ గ్రామన వందేళ్ళ ఉద్యమ చరిత్ర వివరిస్తూ నూతన శక్తులను, వ్యక్తులను పార్టీ ఉద్యమం వైపు ఆకర్షిస్తూ యువతను కార్యోన్ముకులను చేస్తూ ఏడాదిపొడువునా కార్యక్రమాలు నిర్వహిస్తామని సాంబశివరావు తెలిపారు. వందేళ్ళ సంబుర సభ నల్లగొండలో డిశంబర్ 30న జరుగనున్నదని ఆ తరువాత తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా సంబురాలు మొదలవుతాయని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రతీ చెట్టుకు, పుట్టకు, ప్రతి ఇంటికి ఉద్యమ చరిత్ర ఉన్నదని ఆ చరిత్రను నేటి తరాలకు తెలియజెప్పటమే లక్ష్యంగా ఖమ్మం జిల్లా సమతి ముందుకు సాగలని ఆయన తెలిపారు. దేశంలో బీజేపీ పాలనలో మంచిఏమి జరుగకపోగా అనేక ప్రజా వ్యతి రేక విధనాలు చోటు చేసుకున్నాయన్నారు. ఆర్థిక అంతరాలు పెరిగి సంపద ప్రొగు పడుతుందని ఇది భవిష్యత్లో లో అరాచకానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. బీజేపీ అభివృద్ధిని మరచి మతాన్ని నమ్ముకున్నదని మత ప్రాతిపదికనే ప్రభుత్వ కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. మతం అధికారం కార్పోరేట్ సంపద కలగలిసి దేశాన్ని పాలిస్తున్నాయని కూనంనేని తెలిపారు. కాంగ్రెస్పార్టీ ప్రజా వ్యతిరేకతను దేశవ్యాపితంగా సొమ్ముచేసుకోవడంలో వైఫల్యం చెందుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనసాగడం లేదని ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రభుత్వ విధానాలుండాలని మిత్రపక్షంగా కోరుకుంటున్నామని సాంబశివరావు తెలిపారు. సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు వందేళ్ళ సంబుర కార్యక్రమాలను వివరించగా, జిల్లాలోజరిగిన పార్టీ కార్యక్రమాల నివేదికను జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోకమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, డి.హెచ్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.